DIR. OF INFORMATION & PUBLIC REL
GOVT. OF ANDHRA PRADESH
NEWS PAPER REC
FILE COPY

Regd. No. H-634

200715

ఆంధ్రజనత

Andhra Janatha — సంపాదకుడు : కె. యస్. సుబ్రహ్మణ్యం — Hyderabad.

సంపుటి 5 — హైదరాబాద్, గురువారం 19-6-1958 — సంచిక 332

ఆపరేషన్ కాదు!
నూతన ఔషధ సాధనము! గ్యారంటీ చికిత్స !!
వరిబీజము (బద్ధకం పురుషులు, ఎక్కువ తక్కువ అగుట) ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగు చేయబడును
- వివరములకు: -
రేమండ్ కో (రిజిష్టర్డు)
టి. లక్ష్మీ సైకిల్ దుకాణం రామ మంటర్ రోడ్,
గోషామహల్, హైదరాబాద్.

విజయ ఆయుర్వేద ఫార్మసి [రిజిష్టర్డు]
వరంగల్ వారి సుప్రసిద్ధ ఆయుర్వేద ఔషధములను వాడుడు.
ధాతుక్షయము - వేసవి కాలమున అధిక సేవింపతగినది. కన్నులు, కాళ్ళు చేతుల మంటలు వడదెబ్బచే నీరసించిన వారలకు ఉత్తమమైనది. ఎండ వేడిచే కల్గు వికారములు రాకుండా కాపాడును
వెల: 1/2 పౌ: రూ 2-25
మగవారికి - మూత్రములో మంట, ధాతు స్రవమును తొలగించి బలపరచేయును వెల 1/4 పౌ॥ రూ. 2 25.
కేటలాగు, సలహా ఉచితము
వివరములకు:
విజయ మెడికల్ స్టోర్స్, వరంగల్

కొచ్చిన్ రేవులో 8 వేల మంది కార్మికుల సమ్మె విరమణ

—(o)—

ఇతరులు వారిని అనుసరించాలని శ్రీ ఎస్. కె. పాటిల్ విజ్ఞప్తి

—(o)—

పోలీసు కాల్పులకు నిరసన

మద్రాసులో హర్తాళ్

మద్రాసు, జూన్ 18

గత సోమవారంనాడు సమ్మె చేస్తున్న రేవు కార్మికులపై జరిగిన పోలీసు కాల్పులపట్ల నిరసనను ప్రకటించటానికి గాను మద్రాసులో నేడు హర్తాళ్ జరిగినది.

నగరంలోని సుమారు 100 కార్మిక సంఘాల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని నగరంలో నేడు చెక్కు దుకాణాలు మూసివేయబడినవి

మొన్నటి పోలీసు కాల్పులలో 8గురు చనిపోయారని, దాదాపు 150 మందికి గాయాలు తగిలినవని పౌరులకు నివేదిత మే.

కొంత మంది దుకాణాలవద్దకు వెళ్ళి వాటిని మూసివేయవలసిందిగా వాటి యజమానులను కోరుతూ ఉండగా పోలీసులు వారిలో 10 మందిని అరెస్టు చేశారు. ఇది తప్పితే, హర్తాళ్ మొత్తంమీద ప్రశాంతంగానే ఉన్నది. నగరంలో దాదాపు దుకాణాలన్నీ మూసివేయబడినవి. కొన్ని మాత్రం ఉదయం తెరువబడినవి కాని ఆ తర్వాత వాటి యజమానులు విజ్ఞప్తి చేయగా వాటిని కూడా మూసివేశారు.

హోటళ్లు, టీ దుకాణాలు, పాను దుకాణాలు తప్పించి తక్కిన దుకాణాలన్నీ మూసివేయబడినవి

హర్తాళ్‌లో పాల్గొన వలసిందిగా హెచ్చరిస్తూ చేసిన విజ్ఞప్తిని పాటించి దక్షిణ రైల్వే వర్క్‌షాపుల ఉద్యోగులు విధులకు హాజరు కానందున అవి నేడు పనిచేయలేదు

బొంబాయి, కలకత్తా, మద్రాసు రేవులలో యథా ప్రకారం సమ్మె సాగుదల

కొచ్చిన్ రేవులో పనిచేస్తున్న సుమారు 8 వేల మంది కార్మికులు బుధవారంనాడు తిరిగి పనిలో ప్రవేశించారు కాని బొంబాయి, కలకత్తా, మద్రాసు, విశాఖ పట్టణం రేవులకు చెందిన లక్ష మంది కార్మికులు త్వరలో సమ్మె విరమించే సూచనలేమీ కన్పించటం లేదు.

కొచ్చిన్ కార్మికులు నిన్నరాత్రంతా సమావేశం జరిపి సమ్మె విరమించాలనే నిర్ణయానికి వచ్చారు. అయితే సమ్మె విరమించే విషయమై ముందుగా మాతృ సంస్థ అయిన అఖిల భారత ఓడరేవు కార్మికుల ఫెడరేషన్ అనుమతి తీసుకోబడిందని, కొచ్చిన్ రేవులో పరిస్థితులు ఇతర రేవులవలె కాక అదోవరకంగా ఉన్నందువల్లనే ఈ నిర్ణయం తీసుకోబడిందని అక్కడి కార్మిక సంఘం అధికారులు అన్నారు.

కొచ్చిన్ కార్మికుల ఈ నిర్ణయం సరియైనదని ప్రకటిస్తూ, ఇతర రేవులలో కార్మికులు కూడా కొచ్చిన్ చూపిన మార్గాన్ని అనుసరించాలని కేంద్ర రవాణా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు.

అఖిలభారత ఓడరేవు కార్మికుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సుభాష్ చటర్జీ నేడొక ప్రకటన చేస్తూ కేంద్ర రవాణా మంత్రి కార్మికుల ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలు జాతి ప్రయోజనాలకంటే తన వ్యక్తిగత గౌరవానికే అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆరోపించారు. ప్రధాని నెహ్రూకు ఒక టెలిగ్రామ్ పంపి ఈ విషయంలో స్వయంగా జోక్యం కల్గించుకోవాలని ఆయనను కోరాడు

దేశంలోకి పెద్దదైన మద్రాసు, బొంబాయి, కలకత్తా రేవులలో మొదట రెండు రోజులకంటె బుధవారం రోజున హడావిడి కొంచెం జాస్తీగానే కనిపిస్తున్నది

కలకత్తా అధికారులు తమ రేవులో ఈ రోజు 10 ఓడలలో సరుకు దింపి కొత్త సరుకు ఎక్కించామని తెలిపారు అంటే ఆ రేవులో నిలిచిఉన్న ఓడలలో సగం ఓడలపై పని పూర్తయినదన్న మాట. ఈ రోజున అప్పుడప్పుడు వర్షం వచ్చినందున మధ్య మధ్య పనిఆపివేయవలసి వచ్చినదని లేకుంటే మరి కొన్ని నౌకలలో సరుకులు దింపటం, ఎక్కించటం జరిగేదేనని వారు అంటున్నారు

బొంబాయిలో ఈ రోజు రెండు ఓడలలోనుంచి సుమారు వెయ్యి టన్నుల ఆహారధాన్యాలు దింపబడినట్టు అధికారులు తెలిపారు. యీ కార్యక్రమంలో భ్రష్టులైన కార్మికులకు రక్షణ దళాలవారు సహాయంచేశారట. అక్కడున్న ఈ రెండు ఓడలలో కలిసి 25,000 టన్నుల ధాన్యం ఉన్నది. సమ్మె ప్రారంభం కాకముందు 7 వేల టన్నుల ధాన్యం దింపారు మంగళవారంనాడు మరో 400 టన్నుల దింపారు.

బొంబాయి రేవులో ఓడలలోనుంచి గోధుమలు దింపటానికి ఈ రోజున ఒక మెకానికల్ లోడర్‌ను పనిలో పెట్టారు. సమ్మె జరిగిన తర్వాత మెకానికల్ పరికరాలను ఉపయోగించడం ఇదే ప్రథమం.

బుధవారం ఉదయం మద్రాసు రేవులో అన్ని తరహాల కార్మికులను కలిపితే మొత్తం రెండు వేల మంది పనిచేస్తూ ఉన్నారు అంటే సామాన్యంగా ఉండే సంఖ్యలో సగం మంది ఉన్నారన్న మాట బెర్త్‌లో ప్రవేశ పెట్టబడిన మొత్తం ఐదు నౌకలపైన నూనె టాంక్‌పైన కూడా ఈ రోజున పని నడిచినది.

కొచ్చిన్ రేవు కార్మికుల సంఘాలలో కెల్ల పెద్దదైన తిరుముగ తోటి కలి యూనియన్‌కు నేడు ఉదయం సమావేశమై సమ్మెను విరమించాలని నిర్ణయించినది.

వీరు తిరిగి పనిలో ప్రవేశించటంతో సమ్మె ప్రారంభమైన రెండు రోజుల అంతరం కొచ్చిన్ రేవులో పనులు యథా ప్రకారం కొనసాగినవి.

సమ్మె జరిగిన రెండు రోజులలో ఓడలకు సరుకు ఎక్కించటం, సరుకు దింపటం మొదలైన పనులు ఎక్కడి వక్కడే నిలిచిపోయినవి 16 స్టీమర్లు వట్టిగా పడి ఉండిపోవలసి వచ్చినది,

బొంబాయి రేవులో ప్రయాణీకుల నౌకకు చిన్న ప్రమాదం

బొంబాయి, జూన్ 18

"సరస్వతి" అనే భారత స్యాసింజర్ నౌక ఈరోజున కొప్పి సముద్రంలోని బల్లార్డ్ పైర్ మోల్ స్టేషన్‌లో తన స్వశక్తితో బెర్త్‌లోకి వెళ్ళటానికి నియత్నించగా డాక్ గోడతో ఢీకొన్నది.

నీటి లైన్ పైన ఓడ బాడీలో చిన్న రంధ్రం పడింది. ఓడలో ఆ ప్రాంతంలోనే ఉన్న తాజానీటి టాంక్ నిండి నీరు బయటకు కారటం ప్రారంభించింది.

"సరస్వతి" ఈరోజున 150 మంది ప్రయాణీకులను తీసుకొని కరాచీనుంచి ఇక్కడికి వచ్చినది. రేవులోకి ప్రవేశించడానికి ప్రయత్నించగా ఈ ప్రమాదం జరిగినది. తర్వాత నౌకా దళం వారి సహాయంతో అది రేవులోకి చేర్చబడినది.

ప్రమాదం జరిగిన వెంటనే పోర్టు ట్రస్టు అధికారులు నౌకా యజమానులైన బొంబాయి స్టీమ్ నేవిగేషన్ కంపెనీ అధికారులు రేవులోకి వచ్చారు.

ఈ ప్రమాదంపై తర్వాత విచారణ జరపటం చేయబడుతుందని భావించబడుతున్నది.

మద్రాసు హార్బర్‌లో ప్రమాదం

అసత్య వార్తల ఖండన

మద్రాసు, జూన్ 18

మద్రాసు హార్బర్‌లో ప్రమాదం జరిగి కొత్తగా నియమింపబడిన కార్మికులు ఐదుగురు చనిపోయారన్న వార్తలు వట్టి పుకార్లని పోర్టు ట్రస్ట్ అధికారులు ప్రకటించారు.

మద్రాసు పోర్టు ట్రస్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. సి. సి. ఆంథోనిపిళ్ళై, మద్రాసు హార్బర్ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. కె. అయ్యంగార్ కలిసి విడుదలచేసిన ఒక ప్రకటనలో హార్బర్ ప్రాంతంలో ప్రమాదం జరిగిందని, ఒక అధికారి మరణించాడని ఆరోపించారు.

పోర్టుట్రస్టు అధ్యక్షుడు, పోలీస్ కమీషనర్ కూడా డాక్ ప్రాంతంలో ఎట్టి ప్రమాదము జరగలేదని అన్నారు.

బీరుట్‌కు రాజేశ్వర్ దయాల్ ఆగమనం

బీరుట్, జూన్ 18

ఐక్యరాజ్య సమితి పరిశీలక దళంలో భారత ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాల్ నేడిక్కడకు విమానంలో వచ్చారు.

వచ్చీ రావటంతోనే శ్రీ దయాల్ సమితి పరిశీలక దళంలోని ఇతర సభ్యులతో చర్చలు జరిపారు.

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి ఓటమి

ఢాకా, జూన్ 18

తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీలో బడ్జెట్ డిమాండ్లపై చర్చ సందర్భంలో ఒక కోత తీర్మానంపై అతావుర్ రహమాన్ ఖాన్ ప్రభుత్వం ఈరోజున ఓడిపోయింది.

ఈ ఓటమిని తాను అవిశ్వాస తీర్మానంగా భావిస్తానని, నేడే తన రాజీనామా కూడా ఇస్తానని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వ ఆహార విధానం విషయమై సందేహాలపై చర్చజరపాలనికోరుతూ ఈకోత తీర్మానాన్ని కృషిక్ శ్రామిక్ పార్టీ సభ్యుడు శ్రీ అబూ మహ్మద్ ప్రవేశ పెట్టారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా 138, అనుకూలంగా 126 ఓట్లు వచ్చాయి. ఈ కోత తీర్మానాన్ని విశ్వాస తీర్మానంగా ప్రవేశ పెడతున్నానని ప్రతిపక్ష నాయకుడైన శ్రీ అబూమహ్మద్ అన్నారు.

నేల్ సేన్‌గుప్త నాయకత్వంలో సుమారు 10 మంది కాంగ్రెస్ సభ్యులు పార్టీలోనుంచి వెళ్ళిపోయి, ప్రతిపక్షంలో చేరిపోతామని నిన్న ఒక ప్రకటన చేశారు

ఈరోజున సభ ప్రారంభమై తర్వాత 9 మంది అవామీలీగ్ సభ్యులు సభా మధ్యం ప్రక్కకు వెళ్ళి కూర్చున్నారు.

నేషనల్ అవామీపార్టీ సభ్యులు 28 మంది సభకు హాజరైనారు. వారిలో 19 మంది ఓటింగ్‌లో పాల్గొని తటస్థంగా ఉండి పోయారు.

తూర్పు పాకిస్తాన్‌లో అవామీలీగ్ భవిష్యత్తును తేల్చటానికి జరిగిన ఈ సమావేశానికి ప్రేక్షకులు పెద్దసంఖ్యలో హాజరైనారు. అసెంబ్లీభవనం జనంతో కిక్కిరిసి పోయింది.

గవర్నర్ పదవినుంచి బర్తరఫ్ చేయబడిన 58 సంవత్సరాల వృద్ధ నాయకుడు ఫజలుల్ హక్ కూడా ఈ రోజున అసెంబ్లీలో ప్రేక్షకుల మధ్య వచ్చికూర్చున్నారు.

శ్రీబద్రీవిశాల్ పిట్టీ అప్పీలు

హైకోర్టులో విచారణ ప్రారంభం

హైదరాబాద్, జూన్ 18

సామాన్య ఎన్నికలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్థానానికి తాను దాఖలు చేసిన నామినేషను కాగితాన్ని రిటర్నింగ్ ఆఫీసరు నిరాకరించడం అక్రమమని చెప్పుతూ శ్రీ బద్రీవిశాల్ పిట్టీ హైకోర్టులో దాఖలు చేసిన అప్పీలు ఈ రోజున రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచి యెదుట విచారణకు వచ్చింది.

ఈ నామినేషన్ను నిరాకరించడం వల్ల ఇప్పుడు జరిగినదేమనగా విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగా ఉన్న శ్రీ కె. వి. నరసింగరావు గారు పోటీకుండా ఎన్నుకొనబడినట్లు ప్రకటించ బడింది.

నామినేషను కాగితాన్ని నిరాకరిస్తూ రిటర్నింగ్ ఆఫీసరు చేసిన నిర్ణయాన్ని ఎలెక్షను ట్రిబ్యూనల్ సమర్థించింది. శ్రీ పిట్టీ హైకోర్టుకు అప్పీలు చేశారు.

సుప్రీమ్‌కోర్టు అడ్వొకేటు శ్రీ ఎమ్. కె. నంబియార్ గారు శ్రీ బద్రీవిశాల్ పిట్టీ వకాలత్ వాదిస్తూ రిటర్నింగ్ ఆఫీసర్ యెదుట లేవదీయబడని కారణాలను ఎలెక్షన్ ట్రిబ్యూనల్ విచారణలో కి తీసుకోరాదు ఉచితంకాదనీ. న్యాయ సమ్మతం కూడా కాదని వాదించారు. రిటర్నింగ్ ఆఫీసర్ యెదుట తెలుపబడిన కారణాలకు మాత్రమే ఎలెక్షన్ ట్రిబ్యూనల్ విచారణ పరిమితమై ఉండాలనీ, అప్పీలుదారుని నామినేషన్ కాగితాన్ని నిరాకరించడం యుక్తమా కాదా అనే విషయాన్ని నిర్ణయించడానికి వారు కొత్త కారణాలను విచారించ గూడదని శ్రీ నంబియార్ వాదించారు.

అప్పీలుదారుడైన శ్రీ పిట్టీగారు

(మిగతా 4 వ పేజీలో)

ఎగుమతి దిగుమతి వ్యాపారానికి దెబ్బ

ఓడరేవు కార్మికుల సమ్మెపై వాణిజ్య పరిశ్రమల చేంబర్ అధ్యక్షుని వ్యాఖ్య

కలకత్తా, జూన్ 18

భారతదేశపు ఆర్థిక వ్యవస్థకతి సమైన పరిణామదశలో ఉన్న ఈ సమయంలో దేశ వ్యాప్తంగా ఓడరేవు కార్మికులు సమ్మె చేయటానికి పూనుకొన్నందువల్ల మనదేశపు ఎగుమతి-దిగుమతి వ్యాపారం పూర్తిగా స్తంభించి పోయినదని భారత వాణిజ్య పరిశ్రమల ఛేంబర్ల ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి. పి. సింగ్‌రాయ్ అన్నారు.

"ఇప్పుడు సమ్మె విరమించబడినప్పటికీ-ఇలా జరగగలదని నేను అనుకున్నాను-ఇంతకుముందే కల్గిన నష్టాన్నుంచి మనం కోలుకొనడానికి కనీసం నెలరోజులైనా పడుతుంది" అని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

"కలకత్తా, మద్రాసు, బొంబాయి రేవులు మూడింటిలోనే 112 నౌకలు పనిపాటలేకుండా వట్టిగానిలబడి ఉన్నాయి. మనదేశానికి ఎంతో విలువైన విదేశ మారకద్రవ్యాన్ని సంపాదించి పెట్టగల సరుకులను నౌకలలోకి ఎక్కించటం మనదేశానికి దిగుమతి అయినసరుకులను దించుకొనటం ఆగిపోయినది. ప్రజాశ్రేయ పథకాలను అమలు పరచటమనే దృష్ట్యా మాత్రమే కాక, దేశంలో ఉత్పత్తి తగ్గకుండా కాపాడడానికి, నిరుద్యోగం పెరగకుండా నిరోధించడానికికూడా వస్తువులను నౌకలలోనుంచి దించటం, నౌకలలోనికి ఎక్కించటం తిరిగి ప్రారంభించబడాలి ఈ సమ్మెవల్ల మన దేశానికి వచ్చిన ఆహారధాన్యాలు కూడా నౌకలలోనే ఉండిపోయాయి. ఈ నష్టాలే కాక ఈ సమ్మెవల్ల ఇతర అనేకవిధాల కూడా మనదేశానికి నష్టంకల్గుతున్నది.

దీనివల్ల ఉద్యోగపరిస్థితిపైన, ధరలపైన వత్తిడి పడటం కూడా సంభవమే

నగరానికి రాత్రి హైస్కూల్

హైదరాబాద్, జూన్ 18

కార్మికులయితే పగటిపూట పనిచేసేవారి సౌకర్యార్థం హైదరాబాద్ నగరంలో 1958-59 విద్యా సంవత్సరంనుంచి రాత్రి హైస్కూల్ ఒకటి ప్రారంభించబడనున్నది. ఇటువంటి సంస్థను ప్రారంభించటం ఇదే తొలిసారి

ప్రయోగాత్మకంగా ఇటువంటి పాఠశాలను స్థాపించడానికి నూతన విద్యా సమితి వారికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిచ్చినది, ఈ హైస్కూలులో 9,10,11వ తరగతులు మూడు మాత్రమే ఉంటాయి.

ఈ పాఠశాల సాయంకాలం 6 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు పనిచేస్తుంది. 35 నిమిషాల కొకటి చొప్పున రోజుకి ఐదు పీరియడ్స్ ఉంటాయి.

ఆంధ్ర ప్రాంతంలో కొత్తగా 8 మాధ్యమిక పాఠశాలలను స్థాపించడానికి స్థానిక సంస్థలకు, ప్రైవేట్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని ఇచ్చినది, అంతే కాక 27 హైయర్ ఎలిమెంటరీ స్కూళ్ళను మాధ్యమిక పాఠశాలలుగా మార్చటానికి కూడా అనుమతినిచ్చినది. ఆంధ్ర ప్రాంతంలో 47 పాఠశాలల్లోను, తెలంగాణా ప్రాంతంలో 58 పాఠశాలల్లోను పై తరగతులు తెరవడానికి కూడా ప్రభుత్వం అనుమతిని ఇచ్చినది

కౌలాలంపూర్, జూన్ 18

ఆసియన్ అఫ్రికన్ రాజ్యాలరెండవ సమావేశంలో మలయాకూడా పాల్గొనగలదని ప్రధాని అబ్దుల్ రహమాన్ నేడిక్కడ ఫెడరల్ కౌన్సిల్‌లో ప్రకటించారు.

నాయకర్ ప్రారంభించనున్న కొత్త ఉద్యమం

ఈసారి దేశపటాలపై దాడి

కుంభకోణం, జూన్ 18

తమిళనాడు మినహా మిగతా భారతదేశ పటాన్ని తగులబెట్టే ఉద్యమాన్ని త్వరలోనే ప్రారంభించగలనని ద్రవిడ కజకం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ నేడిక్కడ ఒక బహిరంగ సభలో ప్రకటించారు. తానింతవరకు నిర్వహించిన ఉద్యమాలు ప్రభుత్వాన్ని మార్చలేక పోయినవనీ తాను ఇకముందు నిర్వహించే ఉద్యమాలు వెనుకటి వాటికంటె చిత్రంగా ఉండగలవనీ ఆయన అన్నారు.

శాంతియుత విధానాల ద్వారా లక్ష్యం సాధించ లేకపోయిన పక్షంలో కత్తితే పట్టడం విధా గత్యంతరం లేదని ఆయనఅన్నారు.

ఇమ్రీ నగీ ఉరి

ఢిల్లీవర్గాలలో తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 18

హంగెరీ మాజీ ప్రధాని ఇమ్రీ నగీ ఆయన సహచరులు ఉరితీయబడ్డారన్న వార్త ఢిల్లీ నగరంలో పిడుగుపాటు వలె వినిపించినది.

ఈ సంఘటనపై అధికారులు వ్యాఖ్యానం చేయడానికి నిరాకరించినప్పటికీ. రాజకీయ కారణాలను పురస్కరించుకొని ఇలా మరణదండనలు విధించటం ఆలా చెడ్డదని అని వారంతా అభిప్రాయ పడుతున్నారు అందులో ఈ కేసులో బహిరంగ విచారణ జరపకుండానే ప్రముఖ రాజకీయ నాయకులను ఉరితీయటం మరీ విచారకరమైన విషయం.

మహబూబ్ నగర్ జిల్లాలో గాలివాన

చెట్లు, గుడిసెలు అనేకం నేల మట్టం

మహబూబ్‌నగర్, జూన్ 18

నందిపేట, తిమ్మరాల, శివార్లలో ఇటీవల పెద్ద గాలివాన వచ్చి అనేక వృక్షాలను నేల గూల్చి వేసినది. గడ్డి వాములు నామ మాత్రానికైనా లేకుండా ఎగిరి పోయాయి. పిడవాళ్ల గుడిసెలు అనేకం కప్పులు ఎగిరి కూలిపోయాయి. నష్టం రెండు వేల రూపాయల వరకు ఉండవచ్చు. పొలాల గోవిందు అనే వ్యక్తి తుపానులో మైలు దూరాన స్పృహ తప్పి పడిపోయాడు.



నానాటికి విషమిస్తున్న లెబనాన్ పరిస్థితి

భద్రతా మండలి అత్యవసర సమావేశం జరగాలని ప్రభుత్వం విజ్ఞప్తి

బీరుట్, జూన్ 17

ఇటీవల రాజధానిలో తీవ్ర పోరాటాలు జరిగి, తన్నిలితంగా విషమించిన పరిస్థితులను పరిశీలించటానికి భద్రతా మండలి అత్యవసర సమావేశం జరగాలని లెబనాన్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినది.

లెబనాన్ మంత్రి మండలి నిన్నరాత్రి సమావేశమై ఈవిషయంలో అవసరమైన చర్యలు గైకొనవలసిందిగా ప్రస్తుతం వాషింగ్‌టన్‌లోఉన్న విదేశాంగమంత్రి శ్రీ ఛార్లెస్ మాలిక్‌కు ఆదేశం పంపినది.

ఐక్యరాజ్య సమితి నియమించిన పరిశీలక బృందం తమ కార్యక్రమం ప్రారంభించక ముందే లెబనాన్ పై చర్య గైకొనటంవల్ల సమితి మరికొన్ని పటిష్టమైన చర్యలను తీసుకోవాలని లెబనాన్ వాంఛిస్తున్నట్టు స్పష్టమౌతున్నది. తిరుగుబాటు దారుల సవాలును ఎదుర్కొనటానికిగాను, పరిశీలక బృందాన్ని నియమించడం ద్వారా ప్రభుత్వానికి చేసిన సహాయం చాలదని అక్కడ సన్నిహితులు భావించబడుతున్నది

తిరుగుబాటు విదేశ సహాయం లేకుండా మరికొన్ని నెలల పాటు పోరాటం సాగించటానికి అవసరమైన సాధన సంపత్తి వారివద్ద నున్నదనీ కూడా భావించబడు తున్నది

సమితి సైన్యాలకై విజ్ఞప్తి

బీరుట్, జూన్ 17

లెబనాన్‌లో నానాటికీ తీవ్రమౌతున్న పరిస్థితులదృష్ట్యా పశ్చిమ రాజ్యాలు జోక్యం చేసుకొనటం జరగవచ్చునని నేడిక్కడ అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

లెబనాన్ పరిస్థితి చర్చించటానికి భద్రతామండలి అత్యవసర సమావేశం జరగాలని ప్రభుత్వం విజ్ఞప్తిచేసింది పరిస్థితి చక్కబడటానికి సమితి దళాలను పంపవలసిందిగా కూడా లెబనాన్ విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తున్నది లెబనాన్

(మిగతా 4 వ పేజీలో)

విశాఖ రేవులో పరిస్థితి

విశాఖపట్టణం, జూన్ 18

విలాయ్ ఉక్కు కర్మాగారంలో సరఫరా చేయబడిన సామగ్రిని నౌకలలోనుంచి దింపటానికి ఉద్దేశించిన సంచార క్రేనులు మూడు కూడా పనిచేస్తున్నందున ఈ రోజు సరుకులను దింపుట జరిగిపోయింది.

పోర్టు అధికారులకు సహాయపడుతున్న కార్మిక శాఖ వారు క్రేనులన

(మిగతా 4 వ పేజీలో)

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, జూన్ 18

అరలక్ష ధర	33.01
ముగింపు ధర	33.10

విళంబి నామ సంవత్సరం

గురువారం, జూన్ 19, 1958
ఆషాఢ శుద్ధ విదియ
విదియ మ॥ 12-21
పూర్వాషాఢ రా॥ 9-54
వర్జ్యం ఉ॥ 9-47 మొ॥ 29 వ,

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం 4805
మేనేజ్ మెంట్ 4950

గురువారం, జూన్ 19, 1958

దారుణం

హంగెరీ మాజీ ప్రధాని ఇమ్రీ నగీని, ఆయన సహచరులు ముగ్గురిని ఉరి తీయటం దారుణాతి దారుణమైన విషయం.

తలుచు కొంటేనే ఒళ్లు గగుర్పొడిచే ఈ నేరాన్ని సంఘటన రష్యన్ కమ్యూనిజంపై మరొక మాయని మచ్చ. రష్యన్ కమ్యూనిజం పుట్టి చర్మాన్ని నిర్మించి, కేవలం సాంఘిక, కాకాహాకాన్నే పుచ్చుకొంటున్నదన్న ప్రచారాన్ని ఇక ఇప్పుడెవ్వరూ నమ్మరు. నమ్మలేరు.

ఇమ్రీ నగీని ఉరి తీయటమంటే మానవత్వాన్ని చిత్రవధ చేయటమే తప్పించి వేరొకటి కాదు. ఇంతకీ అతను, అతని అనుచరులు చేసిన అపరాధం ఏమిటి? 1956 లో హంగ్రీ ఉపగ్రహ దేశాలలో ఒకటి అయిన హంగెరీలో ప్రజలు తిరుగుబాటు చేశారు. ఏ విధంగా చూసినా అది నిన్న త్రైన జాతీయ విప్లవం. రష్యా పెత్తనం వదిలికూడదని, తమకు సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కోరుతూ హంగెరీ ప్రజలు పెద్దపెట్టున ప్రాణాలకు తెగించి పోరాటాలు సాగించారు. ఈ సమయంలో జాతీయ విప్లవ నాయకుడుగా ఇమ్రీ నగీ ప్రధాన మంత్రి పదవిని స్వీకరించాడు. ఇమ్రీ నగీ జాతీయ వాది అయిన కమ్యూనిస్టు. హంగెరీ తిరుగుబాటు ప్రత్యేకించి కమ్యూనిజానికైనా కాదు. అది కేవలం రష్యా పెత్తనంపై జరిగిన తిరుగుబాటు మాత్రమే. కమ్యూనిస్టులంతా మాస్కోకు దాసులై ఉండాలన్న వాదాన్ని వీరు ప్రతిఘటించారు. పశ్చిమ రాజ్యాల "సామ్రాజ్య తత్వాన్ని" ప్రతిత్యం విమర్శించే రష్యన్ నాయకులు హంగెరీ ప్రజల జాతీయ వాంఛలకు అనుగుణంగా వారికి సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వటానికి బదులు హంగెరీ ప్రజా పోరాటాన్ని తమ సైన్యాలతో అణచి వేశారు. హంగెరీలో రష్యన్ సేనలు ప్రవేశించిన సమయంలో ఇమ్రీ నగీ ఐక్యరాజ్యసమితి సహాయం కోసం విజ్ఞప్తి చేశారు. కాని ఈ లోగానే రష్యన్ సైన్యాలు అతి నిర్దాక్షిణ్యంగా హంగెరీ ప్రజా పోరాటాన్ని అణచి వేసినవి. అప్పుడు ఇమ్రీ నగీ యుగోస్లావియా రాయబార కార్యాలయం శరణు కోరాడు. యుగోస్లావియా ప్రభుత్వం ఆ తర్వాత హంగెరీలో అధికారానికి వచ్చిన కాల్దార్‌తో సంప్రదింపులు జరిపినది. ఇమ్రీ నగీని అతని స్వగ్రామానికి పంపటానికి కాల్దార్ ప్రభుత్వం అంగీకరించినది. అతనిని స్వగ్రామానికి పంపటం కూడా జరిగింది. కాని రష్యన్ సైనికాధికారులు దారిలో అతనిని పట్టుకొని, రుమేనియాకు తీసుకు పోయారు. ఆ తర్వాత ఏదో "మసిపూసి మారేడు కాయ"వంటి విచారణ జరిపి అతనిని, అతని సహచరులను ఉరితీశారు. ఈ ఉరితీయటం రహస్యంలో హంగెరీ ప్రభుత్వానికి ఎట్టి ప్రమేయం లేనట్లే కనిపిస్తున్నది. ఇమ్రీ నగీ మున్నగు వారు ఉరితీయబడ్డారన్న వార్త మాస్కో నుంచే వెలువడినదన్న విషయం కూడా ఈ సందర్భంలో గమనార్హం.

ఈ రాక్షస చర్యనుబట్టి చూడగా, స్టాలిన్‌ను, కృశ్చేవ్‌ను పెద్ద తేడా ఏమీ లేదని స్పష్టమౌతున్నది. తనకు ఎదురు తిరిగిన వారందరికీ ఇదే గతి పడుతుందని బెదిరించటమే బహుశా చేసిన వాగ్దానాలకు విన్నంగా ఇమ్రీ నగీని ఉరితీయించటంలో కృశ్చేవ్ ఉద్దేశమై ఉండవచ్చును. తన ఉపగ్రహ సామ్రాజ్యాన్ని మరింత కట్టుదిట్టం చేసుకొనటానికి ఈ చర్య అవసరమని కృశ్చేవ్ భావిస్తే భావించి ఉండవచ్చును. కాని మానవ హక్కులను, జాతీయ హక్కులను, మానవత్వాన్ని గౌరవించే దేశాలలో మాత్రం ఈ చర్య మూలంగా రష్యాపట్ల వ్యతిరేక భావం మరింత ప్రబలం కాక మానదు.

నగీని ఉరితిసినందుకు నిరసన
డెన్మార్క్‌లో ప్రదర్శనలు

కోపెన్‌హాగన్, జూన్ 18

హంగెరీ మాజీ ప్రధాని ఇమ్రీనగీని 1956 అక్టోబర్ విప్లవ నాయకుడైన మాజీ రక్షణమంత్రి పాల్ మాలెటర్‌ను ఉరి తీసినందుకు నిరసనగా డెన్మార్క్ లోని హంగెరియన్లు, డేనిష్ ప్రజలు నిన్నటిదినం ఇక్కడ పెద్దపెట్టున ప్రదర్శనలు జరిపారు. సోవియట్ రాయబార కార్యాలయంపై రాళ్లు రువ్విటిటిలు విధ్వంసం చేశారు. డేనిష్ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంవద్ద, కమ్యూనిస్టు దినపత్రిక కార్యాలయం వద్దకూడా ప్రదర్శనలు జరిగినవి గాని, పోలీసులు వచ్చి గుంపులను చెదరగొట్టేశారు.

ఇమ్రీ నగీ ఉరి తీయబడినందుకు విజుడసూచకంగా అనేకపోట్ల తెడాలు సహోదరకు దించివేయబడినవి వివిధ డేనిష్ సంస్థలనుంచి సోవియట్ రాయబార కార్యాలయాలకు నిరసన సందేశాలు పంపబడినవి.

స్టాలిన్‌ను మరిపిస్తున్న కృశ్చేవ్
నగీ ఉరితీత వార్తపై డల్లెస్ వ్యాఖ్య

వాషింగ్టన్, జూన్ 17

స్టాలిన్ పరిపాలనలో సాగినహత్యాకాండ తిరిగి ప్రారంభమైనట్లు కనిపిస్తున్నదని హంగెరీ మాజీ ప్రధాని ఉరితీయబడినవార్తన్న వార్తపై వ్యాఖ్యానిస్తూ శ్రీ డల్లెస్ నేడిక్కడ అన్నారు.

హంగెరీ విప్లవ నాయకుని ఉరితీత యుగోస్లావ్ అధ్యక్షుడు శ్రీ టిటోకు హెచ్చరికనీ, శ్రీ టిటో మరికొంత జాగ్రత్త పడక పోతే ఆయనకు గూడా ఇదేగతి పట్టగలదనీ శ్రీ డల్లెస్ అన్నారు స్టాలిన్ వ్యతిరేక ప్రచారం ద్వారా శ్రీ కృశ్చేవ్ అధికారంలోకి వచ్చాడనీ, అయితే ఇక్కడాయన స్టాలిన్ వర్గీయులను మళ్లీ మళ్లీగా అనుసరిస్తున్నాడనీ ఆయన అన్నారు.

ఇమ్రీ ఉరితీయబడిన వార్తను మొట్టమొదటి సారిగా మాస్కో రేడియో ప్రకటించటం గమనించదగిన విశేషమని కూడా ఆయన అన్నారు.

హైదరాబాద్, జూన్ 17

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని మధ్య తరహా యిరిగేషన్ పథకాలింద తూర్పు గోదావరి జిల్లాలోని కొత్తగడ్డ పంపింగ్ పథకానికి నిర్మాణానికి రు 32.85 లక్షలు, లేక ప్రత్యక్ష ఎరోక్ ఖర్చులతో సహా రు. 36,882 లక్షల మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది.

ఖాన్‌సాహెబ్ హత్య కేసులో ముద్దాయి వాఙ్మూలం

లాహోర్, జూన్ 17

ఖాన్‌సాహెబ్‌ను హత్య చేసినట్టుగా చెప్పబడుతున్న ముద్దాయి అట్టా మహమ్మద్ వాఙ్మూలాన్ని స్పెషల్ మెజిస్ట్రేట్ నేడు కోర్టులో చదివి వినిపించారు. ఖాన్‌సాహెబ్‌ను ఏ విధంగా హత్యచేసినదీ ముద్దాయి అందులో వివరించాడు.

అట్టా మహమ్మద్ తన వాఙ్మూలంలో తమ విడాకులిచ్చిన భార్యను తిరిగి పొందటానికిగానుఇటు సమాజంనుంచి, మతశక్తులనుంచి సహాయంపొందే ఉద్దేశంతో లహోర్ వచ్చానని అన్నాడు మొదటఅతడు జమత్ ఇస్లామి వాయకుడైనమౌలానామదూదీవద్దకువెళ్ళాడు. తర్వాత ముద్దాయిలో ఒకరైనఅల్లామామష్రికీ వద్దకు వెళ్ళాడు: మష్రికీ ఇంట్లో ఖుర్షిద్ ఖలీద్‌ను (ఎదురుతిరిగిన అపూర్వ కథలను కొన్నాడు, మష్రికీ అప్పుడు ఇంట్లో లేడు; త్వరలోవస్తాడని చెప్పి అట్టా మహమ్మద్‌ను ఖలీద్ ఆగకున్నాడు. ఇంతలో మష్రికీ వచ్చాడు. "మష్రికీని నేను కలుసుకోగానే చీకటిని వెలుగుగా మార్చుకోవాలని అభ్యర్థిస్తున్నానని" ఆయనతో అన్నట్టు అట్టామహమ్మద్ తన వాఙ్మూలంలో అన్నారు,

హత్య సంఘటనకు సంబంధించి ముద్దాయి వాఙ్మూలంలో ఇంకా ఈ దిగువ విషయాలు వెల్లడించ బడినవి.

మర్నాడు అల్లామామష్రికీఅతన్ని (అట్టా మహమ్మద్) పిలిచి ఒకపని చేస్తావా అని అడిగాడు, ఇంట్లో ఉన్నశత్రువు పైటివాడికంటె ప్రమాద కారకుడని అతనిని హెచ్చరించాడు. ఖాన్‌సాహెబ్ దేశాన్ని హిందువులకు అమ్మివేశాడని అన్నాడు. ఖాన్‌సాహెబ్ కూతురు ఒక పార్శీవ్యక్తిని పెళ్ళాడినదనీ, ఖాన్‌సాహెబ్‌కు కురాన్ అంటే గౌరవం ఎంతమాత్రం లేదని కూడా అన్నాడు.

అట్టామహమ్మద్ అప్పుడు ఈ విషయంలో ఆందోళన ఎంతమాత్రం అవసరంలేదని మష్రికీకి అభయంఇచ్చాడు

అట్టామహమ్మద్ వెంటనే ఉత్మంతై రైల్వేకి వెళ్ళటానికి దానికిగాను అతనికి అరవై రూపాయలు ఇవ్వటానికి నిర్ణయం జరిగింది. ఐతే ఖాన్‌సాహెబ్ ఉత్మంతై వెళ్ళటంలేదు లాహోర్ వస్తున్నట్టు ఖుర్షిద్ ఖలీద్ పత్రికలలో చదివాడు.

ఖాన్‌సాహెబ్ లాహోర్‌లో తన కొడుకు ఇంట్లో బసచేయలేకపోతున్నట్టు మష్రికీకి తెలిసింది, టెలిఫోన్ ద్వారా ఎవరో అవార్తను సాయంత్రానికిఅతనికి అందజేశారు మష్రికీ అప్పుడు ఖుర్షిద్ ఖలీద్‌నుపిలిచి అట్టామహమ్మద్‌కుఖాన్‌సాహెబ్ ఇల్లుచూపించమనిఅన్నాడు.

అట్టామహమ్మద్ తన వాఙ్మూలంలో తర్వాత ఇలా అన్నాడు:

"మే 8 వ తేదీ మధ్యాహ్నం నేను ఖాన్‌సాహెబ్ ఇంటికి వెళ్ళి అయన ఇంట్లో ఉన్నదీ, లేదీ వాకబుచేశాడు. ఖాన్‌సాహెబ్ గుజరాత్ వెళ్ళారని అతడు అన్నాడు. రాత్రికి అక్కడ పుండవచ్చునా అని అడగ్గా చిల్లేసని అన్నాడు. ఇక తేదీతేక అప్పటికి తిరిగి వచ్చేశాను.

"తర్వాత మష్రికీ ఖలీద్‌ను పిలిచి రాత్రికి నాతో వెళ్ళమని, నేను ఎక్కడైతే ఆగమన్నానో అక్కడ నాతోసంతకం చేసి ఉండమని పురమాయించాడు. ఖాన్‌సాహెబ్ ఇంటికి వెళ్లినమీదంగా ఉన్న ఒక చెట్టుమీద కొంతరాత్రి వరకు గడిపాను. తర్వాత చెట్టు మీదినుంచిదిగి తెల్లవారేవరకు ఒక కంచె ప్రక్కనదాగి నడుకొన్నాను. నిద్రపోలేదు.కత్తిని నేల మీద గ్రుచ్చి ఉంచాను తెల్లవారిన తరువాత ఇంటి ఆవరణంలోకివెళ్లాను, అక్కడ పాల మనిషి ఒకడు ఎదురయాడు ఖాన్‌సాహెబ్ ఇంట్లోఉన్నాడా అని అతన్ని అడిగాను. ఉన్నాడని అతడు చెప్పాడు, వెంటనే పైటికి వచ్చిన కొంత సేపయిన తరువాత తిరిగి ఖాన్‌సాహెబ్ ఇంటికి వెళ్ళాను ఖాన్‌సాహెబ్ పైట ఆవరణంలో పచార్లు చేస్తువాడు కొడుకు వరండాలో నల్లొని పత్రిక చదువుకున్నాడు.

"లోపలికి వెళ్ళి ఖాన్‌సాహెబ్‌కు సలామ్ చేశాను, తిరిగి ఆయన ప్రతి వందనం చేయలేదు. వచ్చిన పని ఏమిటని అడిగాడు. నేను అంచి చేయబడిన మనిషినని చెప్పాను. పెద్ద పెద్ద వాళ్ళంతాకలిసి నాతోపాటు ప్రతినిధి పడగొట్టారని చెప్పాను. ఇక సమాజం అయితే నాకార్యాన్ను వానుంచి లాక్కుపోయిందని చెప్పాను. ఆమెను తిరిగి పెళ్ళిచేసుకోవాలనిఅనుకొంటున్నానని కాని, బాధ్యతలేని కొందరు వ్యక్తులు కురాణాకు వ్యతిరేకాస్త్రాలు చెప్పి అడ్డు తగులుతున్నారనీ అన్నాను. కొంతసేపయాక ఆయన వరాండాలోకి వచ్చి కూర్చున్నాడు. ప్రతిక చదవటం ప్రారంభించాడు. తిరిగి ఆయన దగ్గరకి వెళ్ళి కొంతెందూరంలో నుంచున్నాను. వచ్చినపని ఏమిటని మళ్లీ అడిగాడు మిక్కుళ్ళి ప్రార్థించటానికి వచ్చానని చెప్పి, అలావెళ్తూనే అంగిలోపల దాచి ఉంచిన కత్తిని బైటికి తీశాను. కత్తి చూడ్డంతోటి ఖాన్‌సాహెబ్ లేచి నుంచొని వాకైపుకు పరుగెత్తాడు. అతని నేను ఎదుర్కొన్నాను. ఈలోగా రెండు కుక్కలు వామీదికి ఉరికాయి ఖాన్‌సాహెబ్‌ను కత్తితో పొడిచి, ఆ భయంతో పరుగు లంకించుకొన్నాను. ఒక కారు నా వెనకాలే వచ్చి నన్ను గుద్దింది. నేను పడిపోయాను ఎవరో కొందరు జనం నన్ను లోపలికి ఈడ్చుకొని వెళ్లిపోయారు."

వాఙ్మూలం అంతా విని సరిగ్గానే రికార్డుచేయబడిందని ముద్దాయి అంగీకరించాడు.

మరొక ప్రాసిక్యూషన్ సాక్షి ప్రాతిక్యూలం

లాహోర్, జూన్ 16

ఈ రోజున స్పెషల్ మేజిస్ట్రేటు శ్రీ ఎమ్. ఎన్. రజ్వీ యెదుట ఖాన్‌సాహెబు హత్యకేసు విచారణకు వచ్చినప్పుడు మరొక ప్రాసిక్యూషన్ సాక్షి ప్రతికూలుడుగా మారాడు.

పోలీసుల బలవంతంపై తాను ప్రాసిక్యూషన్ తరపున సాక్ష్యమివ్వడానికి ఒప్పుకున్నానని ఇనాయతుల్లా ఆక్తర్ కోర్టువారికి తెలిపాడు. అప్రూవరు ఖుర్షిద్ ఖలీదువలె ఈ తడు గూడా ప్రాసిక్యూషన్ వారిపై ఎదురు తిరిగాడు. ప్రశ్నలు వేయడానికి తన్ను పోలీసులు ఆపినప్పుడు తనపై పోలీసులు చేసిన అత్యాచారాలను ఇనాయతుల్లా ఆక్తర్ వివరించాడు.

ఇదివరలో అతడు మేజిస్ట్రేటు యెదుట ఇచ్చిన వాఙ్మూలానికి విరుద్ధంగా ఇనాయతుల్లా సాక్ష్యం ఇచ్చాడు ఏప్రిల్ 27, జూన్ 10 తేదీలమధ్య ముద్దాయి అల్లమా మష్రికీ అతిథి గృహంలో ఉన్న సమయమున అతిథి గృహంలో తాను అట్టామహమ్మద్ (హత్యావేరం ఆరోపించబడినవాడు) ను చూడలేదనిసాక్షిఅన్నాడు. అల్లమా మష్రికీ వద్దగాని ఖుర్షిద్ ఖలీదవద్దగాని అట్టామహమ్మద్ తన కెన్నడూ కనిపించలేదని అతడుఅన్నాడు అల్లమా మష్రికీ, ముస్లిమ్‌లీగ్ అధ్యక్షుడు ఖాన్ కయూమ్‌ఖాన్ గారల సమావేశ సమయాన కూడా తాను అట్టామహమ్మద్‌ను చూడలేదని తెలిపాడు.

కోర్టు యెదుట ఇనాయతుల్లా ఈ ప్రకటనచేసిన తరువాత ఇనాయతుల్లా తమకు ప్రతికూలుడైనాడని ప్రాసిక్యూషన్ వారు ప్రకటించారు, అతని నుండి నిజం తెలుసుకోడానికిగాను క్రాస్ పరీక్ష చేయడానికి వారు కోర్టువారి అనుమతి కోరారు.

హంతకుడని అంటున్న అట్టా మహమ్మద్ కూడా ఈ రోజున ఇనాయతుల్లాను క్రాస్ పరీక్షకు గురిచేశాడు. ఈ క్రాస్ పరీక్ష రేపు గూడా సాగుతుంది.

మిడతల నివారణ వ్యవహారాల సంఘం
ఈనెల 16నుంచి 21వరకు రోమ్‌లో సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 16

ప్రపంచ ఆహార, వ్యవసాయ వ్యవస్థకు చెందిన మిడతల నివారణ వ్యవహార సంఘం పంచమ సమావేశానికి భారత ప్రతినిధిగా కేంద్ర ఆహార,వ్యవసాయ మంత్రిత్వ శాఖకు సంబంధించిన మిడతల నివారణ శాఖ డైరెక్టరు డాక్టరు, కె. వి. లాల్ హోజరవుతారు. శ్రీ ఎన్. టి. గుల్జా ఇనీ ప్రత్యామ్నాయ ప్రతినిధిగా హాజరవుతారు మిడతల నివారణ సాంకేతిక సలహా సంఘం అష్టమ సమావేశానికి శ్రీ గుల్జారీ హాజరయ్యారు. ఈ సమావేశం ఈనెల 10 నుంచి 13 వరకూ జరిగింది.

103 మంది ప్రభుత్వోద్యోగులపై బహిరంగ విచారణ
అవినీతి నేరాలపై

న్యూఢిల్లీ, జూన్ 17

భారత దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ప్రత్యేక పోలీసు శాఖ వారు 1956ఏప్రిల్‌లో 112 కేసుల విషయంలో బహిరంగ విచారణలు ప్రారంభించారు: 81 మంది గెజిటెడు అధికారులతో సహా 100 మంది ప్రభుత్వోద్యోగులకు ఈ కేసులతో సంబంధముస్నది, పై గెజిటెడు ఉద్యోగులలో ఇంజినీర్లు, సైనిక శాఖకు చెందిన కమిషన్డు అధికారులు, ఎగుమతి దిగుమతుల కంట్రోలర్లు, రైల్వే అధికారులు వున్నారు. విచారణ జూన్ 15 వ తేదీ నుంచి ప్రారంభమైనది.

ఈ శాఖ వారు పెట్టిన కేసులలో 22 కేసులలో ముద్దాయిలపై చర్య తీసుకొనబడినది. ఏడుగురు ప్రభుత్వోద్యోగులు, 16 మంది ప్రయివేట్ వ్యక్తులపై చర్య జరుపబడినది.

ఫ్రాన్స్, ట్యునీషియాల మధ్య ఒప్పందం
సేనల తరలింపు విషయంపై

ట్యూనిస్, జూన్ 17

ట్యూనీషియాలోని ఫ్రెంచి సేనలను ఫ్రెంచి నౌకాస్థావరమైన బెజర్టా ప్రాంతానికి తరలించటానికి సంబంధించిన ఒక ఒప్పందంపై ఉభయ ప్రభుత్వాల మధ్య నేడు ఇక్కడ సంతకాలు జరిగినవి.

మాస్కో చర్చలలో పతిష్టంభన సంభవం
కృశ్చేవ్ లేఖపై డల్లెస్ వ్యాఖ్య

వాషింగ్టన్, జూన్ 17

నిరాయుధ సమావేశం విషయమై ప్రస్తుతం జరుగుతున్న చర్చలను రద్దాలి నిలిపివేయవచ్చునని శ్రీ డల్లెస్ నేడిక్కడ అన్నారు.

పరిష్కారం కావలసిన విషయాలు ఇంకా ఒకటి రెండు మిగిలి ఉన్నా రష్యా తదితర రాజ్యాలతో కలిసి జూలై ఒకటవ తేదీన సాంకేతిక విషయాలపై చర్చలను జరపటానికి తెనీవాలో సమావేశం జరగాలని అమెరికా ప్రయత్నిస్తున్నదనిఆయనఅన్నారు మాస్కోలోరష్యా-విదేశాంగమంత్రి, బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా రాయబారులకూ మధ్య జరుగుతున్న చర్చ. నిలిచిపోయినట్లయితే ప్రస్తుత పరిస్థితి గురించి పశ్చిమ రాజ్యాలు మరొకసారి ఆలోచించవలసి వస్తుందని ఆయన అన్నారు. ఒకటి రెండు వారాలలో సమావేశం జరిగే అవకాశం లేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

'ఉపగ్రహాలు'
డాక్టర్ సయ్యద్ హుసేన్ ప్రసంగం

హైదరాబాద్, జూన్ 14

జూన్ 14వ తేదీన హైదరాబాద్ సైన్స్ అసోసియేషన్ యాజమాన్యాన అమెరికన్ సమాచారశాఖ గ్రంథ భాండారంలో జరిగిన పెద్ద సభలో "ఎక్స్ ప్లోరర్ ఇన్ స్పేస్" 'వాన్‌గార్డ్' అనే విజ్ఞాన ప్రదములైన ఫిల్ములు ప్రదర్శించబడినవి.

గ్రంథ భాండారాధిపతి జార్జిమిల్లర్ స్వాగతోపన్యాసంతో సభ ప్రారంభమైనది. డాక్టర్ కె. టి. ఆచార్యగారు తమ అధ్యక్షోపన్యాసంలో డాక్టర్ సయ్యద్ హుసేన్ గారిని సభికులకు పరిచయం చేశారు. తర్వాత డాక్టర్ హుసేన్‌గారు ఉపగ్రహాలు అనే విషయమై ప్రసంగించారు,

రష్యా అంతరిక్షంలోనికి పంపిన స్పుత్నిక్కులనుగూర్చి,అమెరికా విడుదల చేసిన ఎక్స్ ప్లోరర్ వాన్‌గార్డులను గూర్చి డాక్టర్ సయ్యద్ హుసేన్ వివరించారు. ఉభయ దేశాలూ ఉపయోగిస్తున్న వివిధ రకాల రాకెట్లలో శేదాలనుగూర్చి గూడా ఆయన వివరించారు

కార్యదర్శి శ్రీ మెయిన్‌కర్ వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

హైదరాబాద్, జూన్ 17

నల్గొండజిల్లా కలెక్టరు శ్రీ రామణ్ మామూర్ గారు మసూరీ(ఉత్తర ప్రదేశ్)లోని కేంద్ర సామాజికాభివృద్ధి సంస్థలో ఒకనెల శిక్షణ పొందడానికి పంపబడుతున్నారు. నలుగురు జిల్లా, గూడూరు డివిజన అసిస్టెంటు కలెక్టర్ శ్రీ నరేంద్ర సుధర్ గూడా ఇలాగే పంపబడుతున్నారు.

నర్సాపూరులో రిక్షా డ్రైవర్ల సమ్మె

నర్సాపూర్ (పశ్చిమ గోదావరి), జూన్ 17

నర్సాపూర్‌లోని దాదాపు 150 మంది రిక్షా డ్రైవర్లు నిన్న సమ్మె ప్రారంభించారు. జూన్ 15 వ తేదీ నుంచి రిక్షాలో ఒక్క ప్రయాణీకుణ్ణి మాత్రమే ఎక్కనిస్తున్నారు. ఈ కారణం చేత ప్రతి రోజూ రిక్షా డ్రైవర్ల వద్ద నుండి రిక్షా యజమానులు వసూలు చేసే మొత్తాన్ని తగ్గించాలని వారు కోరారు, అప్పుడు రూ 1-14-0 వసూలుచేస్తున్నారు కాని యజమానులు అంగీకరించకపోవడంవల్ల రిక్షాడ్రైవర్లు సమ్మెప్రారంభించారు.

మాంఘీర్ పట్టణంలో పాఠశాలల మూసివేత
ఎండ ఉధృతం ఇంకా ఏపరీతంగా ఉండటం వల్ల

పాట్నా, జూన్ 17

వడదెబ్బవల్ల బీహార్‌లో గత వారంరోజులలోను మరో 14 మంది చనిపోయారు. దానితో మొత్తం మరణాల సంఖ్య 292 వరకు పెరిగినది.

గతవారం చనిపోయిన 14 గురిలోను 8 మంది పాట్నా నగరానికి చెందిన వారు. వారిలో ఆరుగురు పసిపిల్లలు; మిగిలినవారు షాహాబాద్ జిల్లా సోనేపూర్, మాంఘీర్ పట్టణాలకు చెందిన వారు.

షాహాబాద్ జిల్లాలో వడదెబ్బవల్ల చనిపోయిన నలుగురిలోనుఇద్దరుస్త్రీలు, మార్కెటుకు వెళ్లి తిరిగి వస్తుండగా వడదెబ్బ తగిలి రోడ్డు మీదనే వారు చనిపోయారు.

సోనేపూర్‌లో కూడా ఒక స్త్రీ చనిపోయినది. ముజఫర్‌పూర్ నుంచి లెయినులో వస్తుండగా వడదెబ్బ తగిలి అందులోనే ఆమె చనిపోయినది.

మాంఘీర్‌లో చనిపోయిన వ్యక్తి ఒక వృద్ధ స్త్రీ. వడదెబ్బ తగిలి ఒక రోడ్డు మీద ఆమె చచ్చి పడి ఉన్నది.

వరవెలవుల అనంతరం మాంఘీర్ పట్టణంలో స్కూళ్లు నిన్న నే తెరువబడ్డాయి కాని ఎండ ఉధృతం ఇంకా యథాప్రకారంగానే ఉండటం వల్ల స్కూళ్లన్ని మరొక వారంరోజుల వరకు మూసి వేయబడ్డాయి. మాంఘీర్‌లో ఉష్ణోగ్రత 114 డిగ్రీల నుంచి 117 డిగ్రీల వరకు ఉన్నది. మాంఘీర్ జిల్లాలోని జమలాపూర్ పట్టణంలో గత వారంలో ఉష్ణోగ్రత 120 డిగ్రీల వరకు పెరిగిపోయినది.

షాహాబాద్ జిల్లాలోని దూమాన్, రాజ్‌నగర్, దావాత్, బక్సర్ పంత్, పిలో తాలూకాలలో ఎండ తీవ్రత వల్ల రోడ్ల ప్రక్కన ఉన్న రెట్ల ఆకులన్నీ ఎండు పచ్చగా మారిపోయాయి, మామిడి పళ్ళు రెట్ల మీదనే ఎండిపోతున్నాయి, సోన్ నదిలో నీరు అట్టే లేక పోవటం వల్ల కాలువ ప్రాంతాలకు ఆకుకూరలన్ని పొలాలు అనేకం నీరులేక వీటలు వారిపోయాయి. ప్రాంతాలలో ఇటీవలనే పర్యటించిన ఒక పి. టి. ఐ. విలేఖరి కథనాన్ని బట్టి పైవిషయాలు తెలుస్తున్నాయి.

ముజఫర్ పూర్, సంథాల్ పరగణాలు, సింగ్ భూమ్ గయ, హజారీబాగ్, పూర్ణియతదితర జిల్లాల నుంచి కూడా ఇదేమాదిరి వార్తలు వినవస్తున్నాయి.

వడదెబ్బ తగిలి ఆగ్రాలో 54 మంది మృతి

ఆగ్రా, జూన్ 18

వడదెబ్బతగిలి ఆగ్రాలో గత మూడు రోజులలోను 54 మంది చనిపోయారు. అన్నటి దినం చనిపోయిన వారిలో రెవెన్యూశాఖలో పని చేస్తున్న ఇద్దరు ఛపాసీలు కూడా ఉన్నారు.

తుమ్మలపల్లి గ్రామంలో ఘోరమైన అగ్నిప్రమాదం
ఒక స్త్రీ మరణం, 5 లక్షల ఆస్తి దగ్ధం

వరంగల్, జూన్ 17

ఇక్కడికి 8 మైళ్ళ దూరంలో ఉన్న తుమ్మలపల్లి గ్రామంలో జూన్ 12 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో ఒక స్త్రీ నిలువునా కాలిపోయింది. 8 ఇళ్లు. 800 ఇళ్ళు నాశనమైనవి. సుమారు 5 లక్షల యాభయిలు అంచనా వేయబడింది. వరంగల్ అగ్నిమాపక దళంవారు జూన్ 16న ఈ అగ్నిని చల్లార్చగలిగారు.

ఈ గ్రామం పాడుపడిన దానివలె కనిపిస్తున్నదని పార్లమెంటు సభ్యుడు శ్రీ మధుసూధనరావుగారు ఈ రోజున ఇక్కడ తెలిపారు. వీరున్నూ, ఏ పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డిగారున్నూ ఆగ్రామాన్ని చూచి ఇక్కడికి తిరిగివచ్చారు. వందలాది ప్రజలు నిరాశ్రయులై నారని, చెట్లక్రింద పడిఉన్నారని, వీరిలో అధిక భాగం హరిజనులని శ్రీ మధుసూధనరావుగారు తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు వెంటనే సహాయం చేయాలని తాను ప్రధానికీ, రాష్ట్ర ముఖ్యమంత్రికీ తంతివార్తలు పంపానని శ్రీ మధుసూధనరావుగారు తెలిపారు.

సమాచారం తెలియగానే జిల్లా కలెక్టరు శ్రీ మోహిన్ మజీర్‌గారు, డి. ఎస్. పి. గారున్నూ ఇక్కడికి వెళ్లి అగ్నిబాధితులకు ఆహార ధాన్యాలు, బట్టలు పంచి పెట్టారు.

శ్రీ ఇఫ్తికరుద్దీన్ ఆమరణ నిరశన వ్రతం
బోధన్ చక్కెర ఫ్యాక్టరీ కార్మిక యూనియన్ కార్యదర్శి

బోధన్, జూన్ 16

బోధన్ చక్కెర ఫ్యాక్టరీ వర్కర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇఫ్తికరుద్దీన్ జూన్ 14 వ తేదీ సాయంకాలం ఫ్యాక్టరీ ముఖద్వారం యెదుట ఆమరణ నిరశన వ్రతం ప్రారంభించారు మజ్దూర్ సంఘానికి అనుబంధంగా ఉన్న ఈ యూనియను తమ సర్వీసు పరిస్థితుల విషయమై కింద 8 కోర్కెలను మేనేజ్‌మెంటు అంగీకరించాలని కోరుతూ ఈయన నిరశన వ్రతం ప్రారంభించారు.

ఈ ఉపవాస దీక్షను ఆమోదిస్తూ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్ణయం చేసిన మీదటనే శ్రీ ఇఫ్తికరుద్దీన్ ఉపవాసం ప్రారంభించారు.

యూనియన్ వారు ఈ క్రింది కోర్కెలు కోరారు. తరగతుల వారీ విభజనను సరిదిద్దడము, ఉత్పత్తి జరగని కాలంలో ఉద్యోగం, సీనియారిటీని పరిగణించకుండా ఉండడమూ మేకాలలో గుడిసెలు వేసుకోడానికి సామానుల సప్లయి, నీటి సప్లయి, కాలనీలో మజ్దూర్ వర్కర్లను మాటిమాటికి బదిలీ చేయకుండా ఉండడము, అక్రమంగా సస్పెండు చేయకుండా ఉండడము ఎక్కువపని తీసుకోకుండా ఉండడము ఫ్యాక్టరీలోని కొన్ని పరికరాలను అమలుచేయడము, పెండ్లాపిల్లలు మరణించి బాధపడినవారికి బత్యాలను పునరుద్ధరించడమూ మొదలైనవి.

గుడ్సు ట్రెయిన్ దోపిడి
తూర్పు రైల్వేలో గయవద్ద సంఘటన

పాట్నా, జూన్ 17

గయ నగరానికి ఒక మైలు దూరంలో, తూర్పు రైల్వే గ్రాండు కార్డు సెక్షనులో నాయుధ బందిపోటు దొంగలు ఒక గుడ్సు ట్రెయిన్ను దోచినట్టు ఈ రోజున ఇక్కడికి వార్త వచ్చింది.

పట్టపగలు మధ్యాహ్న సమయమున 40,50 మంది ఆయుధ ధారులు గయ స్టేషన్ వెలుపలి సిగ్నల్సు వద్ద రైలును ఆపి, రైలును కదలించినట్టుగా ఇంజిన్‌లో పాడిచి వెళ్తామని డ్రైవరును బెదరించి, రైలును దోచారని ఇక్కడికి వచ్చిన వార్త తెలుపుతున్నది. రైలులో ముఖ్యంగా ఆహార పదార్థాలు, సిమెంటు ఉన్నది.

ఈ దోపిడి మూలంగా పహాడా పోనుపూరా-ఆంబాసోత్ వ్యాసింజర్ రైలును గయలు కి మైళ్ళ ఎారిలో కాస్తా స్టేషన వద్ద 40 నిముషాలు పడి ఉండాల్సి వచ్చింది. మందు కుండలో దాహం తీర్చుకోడానికి నీళ్ళు తీసుకోడానికి ప్రయాణీకులు అవస్థ పడాల్సి వచ్చింది. చుట్టు ప్రక్కల జిల్లాలోనికి వార్త పంపబడినది.

సైనిక పాఠశాలకు విద్యార్థుల నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 17

డెహరాడూన్‌లో సైనిక శిక్షణాలయంలో చేరగోరే విద్యార్థులను ఎంచుకునే నిమిత్తం దేశంలోని వివిధ కేంద్రాలలో 1958 సెప్టెంబరు 2, 3 తేదీలలో పరీక్ష జరుగుతుంది. వ్రాత పరీక్షకు తోడు మౌఖిక పరీక్షకూడా జరుగుతుంది. పరీక్షలల

4 వ దిగ్విజయ సంయుక్త వారం!
అశోక్ పిక్చర్స్ వారి
రాగిణి
అశోక్‌కుమార్, కిశోర్ కుమార్, పద్మిని, జమీన్
రచయిత, దర్శకుడు: రాఖన్ సంగీతం: ఓ. పి. నయ్యర్
జమురుద్ మహల్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్
(Trupix) — ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్ —

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండరు నోటీసు

టెండర్ల స్వీకరణకు తుది గడువు పొడిగింపు

"వరంగల్లులో బైపింగ్ కళాశాల నిర్మించుటకై" టెండర్లు స్వీకరించుటకు నిర్ణీతమైన 9-6-1958 తేదీ తుది గడువు 25-6-1958 మధ్యాహ్నం 2 గంటలకు పొడిగించబడింది. టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 2-15 గంటలకు తెరువబడును లోగడ ప్రకటించిన యితర షరతులన్నీ యథాతథంగా వున్నవి.

సం. పి. చందర్‌రావు
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. వరంగల్లు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ పోలీసు సిబ్బందికొరకు ఉద్దేశించబడిన పోలీసుల గృహ నివాస వసతికరంద వరంగల్లులో అదనంగా రెండు హెడ్ కానిస్టేబిల్స్, 88 పోలీసు కానిస్టేబిల్ నివాస వసతిగృహాలు నిర్మించుటకై 30-6-58 తేదీ సాయంత్రం 3 గంటలవరకు వరంగల్లులోని వరంగల్లు సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే, వారి కార్యాలయములో నిర్ణీత ఫారములో సీలు చెడ్డల్లు స్వీకరించబడును.

టెండరుపత్రములు వరంగల్లులోని వరంగల్లు సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ కార్యాలయములో, ఆఫీసుపనిచేయు రోజులలో, పని చేయు వేళలలో 21-6-58 నుండి 27-6-58 వరకు దరఖాస్తుచేసి పొందవచ్చును. దరఖాస్తుతోపాటు టెండరు పత్రముల వెల అ॥ మ్మ మొత్తంతోపాటు 12-24 లు చలానాకట్టి పంపవలెను సదరు చలానా 18 డి అమ్మకాలపన్ను -8 ఇతర చెల్లింపులు అనేద్దు కింద వరంగల్లు ఆర్. అండ్ బి. పి. డబ్ల్యు. డి. ఎక్జిక్యూటివ్ ఇంజనీరుగారి పేరుతో జమకట్టవలెను. ప్రతి చలానాతోపాటు 99-నిధిల్ నిర్మాణాలు 3 యితరచెల్లింపులు పద్దు కింద చలానా రూపములో రు. 3.76 లు బయానాధనం దరావత్తు పని సదరు చలానా పంపవలెను.

అదేరోజు సాయంత్రం 3-15 గంటలకు టెండరు తెరువబడును. పని పూర్తిచేయుటకు కాలపరిమితి 12 నెలలు.

సం. పి. చందర్‌రావు
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
వరంగల్లు సర్కిల్.

ముద్రణ • ప్యాకింగ్
లేఖనము • ర్యాపింగులకు
సిర్పూరు
కాగితమును
ఉపయోగించండి
ఆర్ట్ పేపర్, క్రోమోబోర్డులతోసహా అన్నిరకములైన
కాగితములను తయారుచేయువారు
క్రీమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్
మా ప్రత్యేకత
దిసిర్పూర్ పేపర్ మిల్సు
లిమిటెడ్
సిర్పూర్-కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే

శిఖరాగ్రంపై రాష్ట్రపతి స్నాత యజ్ఞం

పెద్దపల్లి, జూన్ 16

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిన్న ఇక్కడి నుంచి సమీపంలోనే ఉన్న ధూప్‌గఢ్ ప్రాంతంలో అడవులతో దట్టంగా కప్పబడి 44, 29 అడుగుల ఎత్తు కలిగిఉన్న సాత్పురా శిఖరానికి వెళ్ళి అక్కడి ప్రశాంతమైన వాతావరణంలో ఒక గంట సేపు చరఖా వడకుతూ గడిపారు.

రాష్ట్రపతి వెంట, రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టాస్కర్, ముఖ్యమంత్రి శ్రీ కైలాస్‌నాథ్ కాట్జూ, కేంద్ర విద్యామంత్రి శ్రీ మౌలానా కూడా వెళ్ళారు.

రికార్డు చేయబడిన ఒక సందేశంలో రాష్ట్రపతి ఇలా అన్నారు: పంచ్‌మరిమంచి ఆరోగ్య కేంద్రం, అందులో ప్రత్యేకించి దగ్గు దమ్ము రోగులకు ఇది చాలా మంచిది. (రాష్ట్రపతికి స్వయంగా దగ్గు దమ్ము కలదు)

ఇది చాలా ప్రశాంతంగాను, ఎలాటి అలజడి లేకుండాను ఉండే ప్రదేశం పెద్దపెద్ద పట్టణాలలో, నగరాలలో ఉండే చెడు వాతావరణానికి, సాటి పరిసర వస్తువులకు ఈ ప్రదేశం, దూరంగా ఉన్నది

ధూప్‌గఢ్ డాక్‌బంగళాలో భోజనం చేసిన అనంతరం రాష్ట్రపతి తిరిగి రాజ భవనానికు తిరిగి వచ్చారు.

గుంటూరు సంస్కృత కళాశాల ప్రారంభోత్సవానికి శ్రీ అనంతశయనం అయ్యంగారికి ఆహ్వానం

గుంటూరు, జూన్ 18

శ్రీ రామకృష్ణ సంస్కృత పరిషత్తు అధ్యక్షుడైన గుంటూరులో ఈ నెల 27వ తేదీన నెలకొల్పనున్న సంస్కృత కళాశాలకు ప్రారంభోత్సవం జరపి వలసిందిగా లోక్ సభ స్పీకరు శ్రీ మావళంకర్ అనంతశయనం అయ్యంగారిని కోరాలని పై పరిషత్ నిర్ణయించింది.

సంస్కృతకళాశాలలో ఈసంవత్సరం సాహిత్య విద్యా ప్రవీణ, భాషాప్రవీణ పరీక్షలకు ప్రవేశము సంవత్సర కక్ష్యలను యంత్రసు కక్ష్యలను ప్రారంభించాలని కూడ నిర్ణయించింది.

శ్రీ రామకృష్ణ సంస్కృత పరిషత్తులో దగువ సభ్యులున్నారు. అధ్యక్షులు శ్రీ రాయప్రోలు లింగన సోమయాజి ఉపాధ్యక్షులు-శ్రీ కర్వారపు రామకృష్ణమూర్తి, కార్యదర్శి-శ్రీ కోటంరాజు సత్యనారాయణ శర్మ, సంయుక్త కార్యదర్శి-శ్రీ నేతి సుబ్బారావు.

సభ్యులు- డాక్టరు కొలచల వెంకట కృష్ణమూర్తి, శ్రీ కాకేళ్ళ వరదుసంబం, శ్రీ పేరా రామయ్య, శ్రీ వి. నరహరి సీతారామయ్య, శ్రీ పన్నాల రామకృష్ణయ్య, శ్రీ పన్నాల వేణుగోపాల కృష్ణమూర్తి, శ్రీ పెనుమాక వెంకట రంగారావు.

విజయనగర పండితులకుగద్వాల పౌరుల సన్మానం

గద్వాల, జూన్ 16

విజయనగర వాస్తవ్యులు సుప్రసిద్ధ పండితులు బ్రహ్మశ్రీ కాశీరి వ్యాసమూర్తిగారు గద్వాలకు విచ్చేసిన సందర్భంలో ఇచ్చట శ్రీ కృష్ణమందిర భక్తసమాజమువారు శ్రీకృష్ణ మందిరంలో ఈ నెల 15వ తేదీ వరకు మహాభారత ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు. 15న శ్రీ కృష్ణ మందిరంలో గద్వాల పౌరులు శ్రీ వ్యాస మూర్తిగారికి రూ.186-0-0 నూతన వస్త్రములు యిచ్చి సత్కరించారు శ్రీ కాండూరి రామాచార్యులుగారు అధ్యక్షత వహించారు

యీ కాలూకాలోని అయిజ గ్రామంలో యీ నెల మొదటి వారంలో శారదా గ్రంథాలయం నెలకొల్పబడినది. శ్రీ మరిడి శ్రీనివాసమూర్తి అధ్యక్షులు, శ్రీ తిమ్మారెడ్డి కార్యదర్శి శ్రీ కె. శివప్ప, గాండ్ల నాగప్ప, రాళ్ళపల్లి శంకరశాస్త్రి, డాక్టరు సంపత్కుమారాచార్లు, గంగన్నగారులు సభ్యులుగా కార్యవర్గం ఏర్పాటు చేయబడినది.

తెలంగాణా మహాకవి శ్రీ మానివాస మామల వరదాచార్యులుగారి 'వేతన' మహా కావ్యప్రచురణార్థము దేశోద్ధారక గ్రంథమాలా నిర్వాహకులు శ్రీ వట్టిపోట అళ్వారు స్వామిగారి ద్వారా విరాళంగా 116-0-0 రూపాయలు గద్వాలమండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గట్టు నర్సింహయ్యగారు యిచ్చినారు.

హైదరాబాద్, జూన్ 17

హైదరాబాదు నగరంలో మూసీ నదికి దక్షిణ ప్రాంతంలోనూ, బీగంబజారు, పురానాపూల్, సబ్జిముండి ప్రాంతాల్లోనూ గల పాఠశాలల యిమామ్‌లకు, సిబ్బందికి అనుకూలంగా పురస్కరించుకొని 1958 జూన్ 1 వ తేదీ నుండి బారికమిస్టులో పాఠశాల, ఎస్టాబిషిమెంట్ ఇన్‌స్పెక్టరు కార్యాలయం ప్రత్యేకంగా పనిచేయనారంభించింది.

నల్లగొండ జిల్లాలో కరువు పరిస్థితి

ఇప్పటివరకు వర్షాలు పడని కారణంగా

నల్లగొండ, జూన్ 17

నల్లగొండ జిల్లాలో సమయానికి వర్షాలు పడకపోవటం కారణంగా, కరువు పరిస్థితి ఏర్పడినది. ఇందుకుగాను నల్లగొండ జిల్లాకు చెందిన మిర్యాలగూడెం, దేవరకొండ, రామన్నపేట తాలూకాలను కరువు ప్రాంతాలుగా నిర్ణయించవలెనని, గత 12వ తేదీ మిర్యాలగూడెంలో జరిగిన జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ఒక తీర్మానం కూడా చేయబడినది

ముఖ్యంగా ప్రతిచోట వరుసగా సాగు కొరత యేర్పడింది. దానిని కొంత వరకైనా తొలగించటానికి గాను, నల్లగొండ రామన్నపేట, మిర్యాలగూడెం, దేవరకొండ తాలూకాలకు లారీల మీద పశు గ్రాసం తరలించబడుతున్నది. కేవలం ఒక్క సూర్యాపేటలోనే రోజుకు కొన్ని వందల లారీలు, బండ్లు గడ్డి తోలుకపోవటం ఒక వారం పది రోజులనుండి సాగుతోంది.

బావులలో నీరు లేక నీట యెద్దడి ఏర్పడింది. దీనితోపాటు ధాన్యం ధరలు కూడా పెరిగిపోయినవి.

గ్రామాలనుండి వినవస్తున్న సమాచారాన్నిబట్టి వర్షాలుపడని కారణంగా వ్యవసాయి పంటల స్థితులు ఇప్పటికే గొంత దెబ్బతిన్నట్లు భావించబడుతున్నది. మెట్టపంటకు వేయతగిన విత్తనాలు వేరుశనగ, నల్ల, పెసర, ఇతర్లు సిద్ధం గావించడం జరిగింది. కాని, ఇకముందు వర్షాలుపడినా తృప్తికరమైన పంటలు పండవని రైతులు నిస్పృహను వెల్లడిస్తున్నారు.

మరి కొన్ని రోజులు వర్షాలు పడకపోతే, పశుగ్రాసం విషయంలోనూ పూర్తి తిండిగింజలకే చాలాకటువైన పరిస్థితి ఏర్పడుతుందని భావించడం జరుగుతుంది. గడ్డి మోపు ధర రు1-8-0 నుండి రు 2-8-0 వరకు పెరిగిపోయింది వాడపల్లి నగరు తాలూకా కొన్ని ప్రాంతాల్లో వర్షములు పడిన కారణంగా గడ్డికి అంత యిబ్బంది ఏమీ లేదనీ తెలుస్తున్నది.

నూనెల్ల పెసలలో నీట కొరతవల్ల బావులలో నీరు లేక రాత్రి కాలంలో అల్లపాటు ఆయిల్ ఇంజనులు తగిడుతున్నది.

క్రీడా పరికరాలు ఎగుమతుల పెంపుదల సంఘం కృషి

న్యూఢిల్లీ, జూన్ 16

భారత ప్రభుత్వం తీసుకున్నట్టి క్రీడా పరికరాల ఎగుమతుల పెంపుదల సంఘం క్రీడల పరికరాల ఎగుమతి వ్యాపారులు, పర్లు నమోదు ను ప్రారంభించింది. క్రీడల పరికరాల ఉత్పత్తిదార్లు ఎగుమతి వ్యాపారులు, తమ పేర్లను నమోదు చేయడానికి నిర్ణీత దరఖాస్తుపారాలు పూర్తి చేసి జూన్ 30వ తేదిలోగా సంఘానికి పంపాలి. నిర్ణీత అర్హతగల ఉత్పత్తి దార్లకు, ఎగుమతి వ్యాపారులకు ఈ సంఘం వారు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను యివ్వగలరు. నమోదు చేయించుకున్న ఎగుమతి వ్యాపారులు అయా ప్రాంతాలలో, పరిశ్రమల శాఖ రిజిస్ట్రార్ల వద్ద నుండి తప్పనిసరి నిర్బంధ పరికరాలు అనుమతులు పొందుతూ ఉండి నిస్తువులకు దగుమతి లైసెన్సు పొందగలరు. భారత దేశంలో తయారైన క్రీడా పరికరాలకు విదేశాలలో విచారణ, ఎగుమతి వ్యాపారుల నివేదికలు పర్యటనలకు విదేశ సౌకర్యాలు ముఖ్యమైన వాటిని ఈ సంఘం కల్పించగలదు

ప్రస్తుతం క్రీడల పరికరాలకు సంబంధించిన నిస్తున్న వారి పేర్లు, ఎగుమతి వ్యాపారుల పర్లు, క్రీడాపరికరాల ఎగుమతి మొదలైనవాటికి సంబంధించిన పూర్తి సమాచారంగల ఒకదర్శనిని ఈసంఘం ఏర్పరిచగలదు. ఎగుమతి వ్యాపారుల ఉత్పత్తిదార్లు 1957 లో, 1958 జనవరి తర్వాత చేసిన ఎగుమతుల వివరాలను ఈసంఘానికి అందచేయాలి. ఈ సంఘ విధాన కార్యాలయం ఢిల్లీలోవున్నది భారతదేశంలోని 160 రకాల క్రీడా నిస్తువులు ఉత్పత్తి చేయబడుతున్నాయి జలంధర్, మీరట్, బాటాలా, ఢిల్లీలో సాలీనా సుమారు యాభయిల పిలుగల క్రీడాపరికరాలు ఉత్పత్తి అవుతున్నాయి, 1957 లో 9.80 లక్షల రూపాయల విలువగల క్రీడాపరికరాలు భారతదేశంనుంచి ఎగుమతి అయినవి.

ట్రంకు టెలిఫోన్ సౌకర్యాలు

న్యూఢిల్లీ, జూన్ 16

రాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటలలోగా ట్రంకు టెలిఫోన్ పిలుపులను మూడవ వంతు చార్జీ వసూలు చేయబడుతున్నది. ఆ సౌకర్యాన్ని ఎక్కువ మంది వినియోగించుకునేట్లు చేయడానికి ఈ చార్జీలను ముందుగానే రాత్రి 11 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటలలోగా బుక్ చేసుకోడానికి అనుమతించాలని నిర్ణయించబడింది.

నిజామాబాద్ నూతన వైశ్య పాఠశాల అభివృద్ధి

పదమూడవ వార్షిక సభలో సమీక్ష

నిజామాబాద్, జూన్ 16

నిజామాబాద్ నూతన వైశ్య ఉన్నత పాఠశాల 13వ వార్షికోత్సవం నిన్న వైశ్య సంఘ భవనంలో అతి వైభవంగా జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎం. వి. గఫూర్‌గారు అధ్యక్షత వహించారు. శ్రీ గిరిరాజ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. ఎల్. ఎన్. శర్మ, టెక్నికల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ కోటేశ్వరరావు మొదలైన ప్రముఖులూ, దాదాపు వేయి మంది ప్రజలు, విద్యార్థులూ ఉత్సవంలో పాల్గొన్నారు.

సాయంత్రం 5-30 కు శ్రీ రాంపురం హనుమాండ్లు గుప్తాగారు ధ్వజారోహణోత్సవం జరిపారు తరువాత సభాధ్యక్షులైన శ్రీ గఫూర్‌గారికిన్నీ, బట్టల వర్తక సంఘ అధ్యక్షులు శ్రీ గజ మాణిక్యం గుప్తగారికిన్నీ పాఠశాల పక్షాన పుష్పమాలలు సమర్పించబడినవి.

కార్యక్రమం పాఠశాల విద్యార్థుల ప్రార్థనతో ప్రారంభమైంది.

తెలుగు విద్వాన్ శ్రీ టి. బి. కృష్ణమాచార్యులు, శ్రీ జి. పండరినాథ్ గుప్తా, వైశ్య యువజనసంఘ సలహాదారుడు శ్రీ సి. ధర్మరాజుగుప్త, శ్రీ పి. రాములుగుప్తాగారులు ఉపన్యాసాలు చేశారు.

పాఠశాల కార్యదర్శి శ్రీ ముక్కామల చంద్రశేఖర్ గుప్తాగారు నివేదికను సమర్పిస్తూ పాఠశాల అభివృద్ధిని సమీక్షించారు. 5 గురు విద్యార్థులతోనూ, ఒక ఉపాధ్యాయునితోనూ 1944లో స్థాపించబడిన పాఠశాలలో ఇప్పుడు 500 మంది విద్యార్థులూ, 17 గురు ఉపాధ్యాయులూ ఉన్నారని నివేదికలో ఆయన తెలిపారు. గత సంవత్సరం వైశ్యయువజన సంఘం వారు రూ 2061-00 విరాళ మొసంగినందుకు కార్యదర్శి కృతజ్ఞత చెల్లించారు. గత సంవత్సరంకంటె ఒక సంవత్సరం పాఠశాలకు ప్రభుత్వం నుంచి గ్రాంటు 3000 రూపాయలు హెచ్చుగా వస్తుందని ఆయన చెప్పుతూ, ఈ సంవత్సరం జిల్లాశాఖాధికారి సహాయానికి కృతజ్ఞత తెలిపారు. పాఠశాల క్రమాభివృద్ధినొంది లోటులకు బాగా ఉపకరించగలదని ఆశించారు.

1957-58లో జరిగిన పరీక్షా ఫలితాలు ప్రశంసనీయంగా ఉన్నవనీ, యనచెప్పుతూ ఏడవ తరగతి కామనీ, ఆర్థికాభివృద్ధి సేవనుకు. పాలైన విద్యార్థులందరు వ్యాస్తే బారని అన్నారు. ఈ సంవత్సరం శిక్షణలు చూపుతూ పాఠశాల ఆర్థిక పరిస్థితి తృప్తికరంగా ఉన్నదని అన్నారు. పాఠశాలకు స్థలం కావలదని కార్యదర్శి చెప్పుతూ వచ్చే సంవత్సరం లోపుగా వైశ్య సంఘం వారు ప్రత్యేక భవన నిర్మాణం చేయగలరని ఆశించారు. పాఠశాల అభివృద్ధికి నగర వైశ్యులు తోడ్పడగోరని అన్నారు కార్యదర్శి నివేదికను సమర్పించారు.

అధ్యక్షులు శ్రీ గఫూర్ మాట్లాడుతూ పాఠశాలాభివృద్ధిని ప్రశంసించారు. పాఠశాలను ఇంకా అభివృద్ధి చేయవలసిందిగా ఉపదేశించారు

శ్రీ గజవాడ మాణిక్యం గుప్తగారు మాట్లాడుతూ మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు పేర పాఠశాలలేదని అన్నారు. గొంత ప్రభుత్వపు నిబంధనలు హైదరాబాద్ వైశ్యుల ప్రధాన కర్తవ్యమని ఉద్బోధించారు. పాఠశాలాభివృద్ధికి అన్నివిధాల సహాయం చేయాలని కోరారు

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. ఎల్. రాజేశ్వరగుప్తగారు మాట్లాడుతూ గత సంవత్సరం పరీక్షలలో ఉన్నత శ్రేణిలో నెగ్గిన విద్యార్థుల పేరు చదివించారు. ఈ విద్యార్థులకు బహుమానములు ఇవ్వబడినవి.

కార్యదర్శి శ్రీ ముక్కామల చంద్రశేఖర్ గారి వందన సమర్పణతో రాత్రి 7-30 కు సభ సమాప్తమైంది.

ఉత్సవం విజయవంతంగా జరగాలనీ, మా హైదరాబాద్ వైశ్యులే కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్యమహాసభ మాజీ అధ్యక్షులు శ్రీ కాలూరు వీరేశలింగం గుప్తాగారు పంపిన శుభసందేశాన్ని కార్యదర్శి సభవారికి చదివి వినిపించారు.

దొంగతనం కేసులో అనుమానంపై అరెస్టులు

బోధన్, జూన్ 17

ఒక దొంగతనం కేసులో పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు అనుమానంపై ఏడుగురిని అరెస్టు చేశారు. కొంత ఆస్తి దొరికింది.

అరెస్టయిన వారుగురు మరాఠీ వాడాకు చెందినవారు. బస్సు స్వాధీనాలూరా జిల్లాలో పూర్తిలో జరిగిన దొంగతనం సంబంధాన్ని వారిని అరెస్టు చేయడమైంది. ఆ దొంగతనంలో 45 తులాల బంగారాలు అపహరించబడినవి.

రేడియో వార్తలు

శుక్రవారం, జూన్ 20, 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 7-00 తెలుగువార్తలు 7-15 కె. అనంతరామారావు; వయొలిన్ 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8-45 ఫుజల్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 భజన్ గీత్ 12-50మరాటీలో వార్తలు 1-00 శ్రీ సంసార్ (హిందీ) 1-45 వాద్య సంగీత 1-50 తెలుగున వార్తలు 2-00 సుగమ సంగీతము 2-10 ఉర్దూలో వార్తలు 2-30 సుగమ్ సంగీత్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ: నీలాటిరేవు ముచ్చటలు మంచి, చెడు, పెత్తనము; ప్రసంగము; ఉరుములు మెరుపులు (రూపకము) విచ్చాపాటి ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ: రంగుశరాట్నము పిల్లల కార్యక్రమము 7-30 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి 9-00 ఆంగ్లము న వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సుగమ్ సంగీతము 9-50 'గాంధీ చర్చ' అయ్యదేవర కాళేశ్వరరావు 10-00 ఘులామ్ మహమ్మద్ ఖాన్: సారంగి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

367.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 జి. కనకవల్లి: వయొలిన్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి

మ॥ 1-00 సుగమ సంగీతము 1-30 శ్రీ శ్రీ యు వాద్యసంగీతము మైసూర్ ట. చౌడయ్య: వయొలిన్, రామా సీయెడ ఖరహరప్రియ రాగం జేహాగ్ 1 40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము; రంగుశరాట్నము, పిల్లల కార్యక్రమము 7-30 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 నాటి ముచ్చు (నాటిక) రచన; ప్రయోగి కోదండరామశాస్త్రి 9-30 సుగమ సంగీతము: వి. లక్ష్మి 9-50 జి. కనకవల్లి: వయొలిన్, తెలియలేదు - ధేనుః (ఆది). ఉపచారము-శ్రీ రవి (యూపలం) నెనరుంచినాను-మాళవి (ఆది), పరమయోగీశుడు-కాపి (ఆది) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఉభయభారత మధ్వతత్వ మహాసభ

హైదరాబాద్, జూన్ 16

నగరంలో ఈ నెల 29వ తేదీన ఉభయభారత మధ్వతత్వ మహాసభలో శ్రీ విద్యా ప్రసన్నతీర్థులవారు వ్యాసరాయమతమనూ పాలో టాపేక్షే సంవత్సరానికొకసారి శ్రీ విద్యా ప్రసన్న తీర్థులవారినే అధ్యక్షులుగా ఎన్నుకోవాలని ఇరువర్గ మధ్వమహా మండలి కార్యవర్గం వారు తీర్మానించారు.

పర్తగలిగొకర్ణ మఠానికి చెందిన వారు శాఖీర్థులవారు కూడా మహాసభలో పాల్గొనటానికి అంగీకరించారు. ఆయన తమ ఉత్తర కెరటాన్ని రద్దుచేసు కొని ఈ నెల 30వ తేదీలోగానే హైదరాబాద్ చేరుకొంటారు.

వీరితో పాటే శ్రీ రాఘవేంద్ర స్వామి మఠాధిపతికూడా మహాసభకు హాజరు కాగలరని అనుకుంటున్నారు

దరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం
హైదరాబాద్
ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255
18-6-1958 బుధవారం

బంగారు తీగె॥	70-0-0	71-0-0
తన్నబియ్యంగోం॥	65-0-0	69-8-0
దొడ్డు ॥	49-0-0	53-0-0
మి॥ అక్కుల్లు	60-00	63-0-0
19 వ నెంబరు	54-0-0	58-8-0
గొట్టెబియ్యం	47-0-0	51-0-0
24 నెంబరు మి॥	66-0-0	66-8-0
కుసుమ మి॥	62-0-0	--
ఢిల్లీలోగాలు మి॥	68-0-0	63-8-0
కె. 12 బియ్యం	62-0-0	62-8-0
జొన్నలు-తెల్లవి	39-12-0	42-0-0
,, చప్పి	39-0-0	39-0-0
,, పచ్చ	39 8-0	—
పసుపు	48-0-0	54-0-0
కందులు	53-0-0	55-0-0
ఎర్రకందులు చి॥	46-1-0	49-2-0
పెసలు	67-8-0	71-0-0
మినుములు	54-8-0	55-0-0
శనగలు	45-4-0	46-0-0
ఉలవలు	38-4-0	—
తెల్లము	36-0-0	42 12-0
యస్ కె కె	64-8-0	65-0-0
అక్కుల్లు	62-8-0	68-0-0
మిరి	152-0-0	169-0-0
దొడ్డు మిర్చి	180-0-0	202-0-0
పంతపండు	50-0-0	65-0-0
ఉల్లిగడ్డ	12-12-0	17-8-0
గోధుమలు	68-0-0	86-0-0
కుసుమలు	46-4-0	46-8-0
నువ్వులు	100-0-0	112-0-0
ఇలాతిపలుకు చి॥	56-0-0	62-0-0
ఇలాతిపలుకు పె॥	86-0-0	87-0-0
ఆముదాలు	60-0-0	—
పత్తిగింజలు సు॥	84-0-0	—
నూలు 12 నెంబర్లు	15-2-0	—
కందిపప్పు పె॥	68-0-0	70-0-0
కందిపప్పు చి॥	60-0-0	65-0-0
మినప పప్పు	72-0-0	75-0-0

(మిగతా 4వ పేజీలో)

ఉయ్యాల తొట్టిలో ప్రశాంతము
ఎప్పుడు ఒక సీసా బర్గాయిన్స్ గ్రైప్ మిక్చర్ సిద్ధంగా వుంచుకోండి. వాయువు, వొప్పి, కడుపు మంట, అజీర్ణాదుల వగైరా నుండి అది వెంటనే ఉపశమం కలుగజేయును. అది సరిపోయునది. ఆరోగ్యంగా గుణమివ్వగలదు.
బర్గాయిన్స్
గ్రైప్ మిక్చర్

ఇండియాలో తయారుచేయబడినది
బర్గాయిన్ బర్‌బిడ్జెస్ అండ్ కో (ఇండియా)
25, థర్డ్ స్ట్రీట్, కలకత్తా-1.
డిస్ట్రిబ్యూటర్: ఎన్. చిమన్‌లాల్ & కం. ప్రిన్సెప్ స్ట్రీట్, బొంబాయి-2.

రేపు 2-30 గంటలకు ప్రారంభం
రాహత్ మహల్‌లో-ముషీరాబాద్
ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి
వీరప్రతాప్
శివాజీగణేశన్, పద్మిని, కన్నాంబ, నంబియార్, తంగవేలు
రాగిణి, పెహెన్
ఇష్టము తియ్యదరంగా గడుస్తోంది-
దీపక్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్
— నవయుగ రిలీజ్ —
(Trupix)
అద్భుతమైన సంగీతం, నృత్యాలతో నిర్మింపబడిన గొప్ప పౌరాణిక చిత్రరాజం


అజంతా సికింద్రాబాద్ కమల్ హైదరాబాద్ రామా వరంగల్
— నమ్రియా రిలీజ్ —
(Trupix)

రేపు 3-30 గంటలకు గొప్ప విడుదల!
ప్యారడైజ్ సికింద్రాబాద్‌లో
శ్రీశక్తి ఫిల్మ్స్ సమర్పించు
హౌరా బ్రిడ్జ్
నటీనటులు: అశోక్‌కుమార్, మధుబాల, కె. ఎన్. సింగ్, సుందర్, కమ్రూ, మదనపురి, కృష్ణకాంత్, కుందన్, టంపకాష్
ఇప్పుడు విజయవంతంగా నడుస్తోంది
రాయల్ హైదరాబాద్
(Trupix) — జగత్ పిక్చర్స్ రిలీజ్ —


ఉస్మానియా విశ్వ విద్యాలయం

ఎం. ఎ. పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, జూన్ 18

ఉస్మానియా విశ్వ విద్యాలయం గణితశాస్త్రంలో నిర్వహించిన ఎం ఎ పరీక్షలో క్రింది వారు ఉత్తీర్ణులైనారు:

ఎం.ఎ. హిస్టరీ (ప్రివియస్)

298 294 295 296 297
298 299 300 301 302
303 304 306 309 310
311 314 316 320 321

ఎం.ఎ. హిస్టరీ (ఫైనల్)

ద్వితీయ శ్రేణి

566 568 574

తృతీయ శ్రేణి

567 570 571 572 573
575

ఎం.ఎ. జాగ్రఫీ(ప్రివియస్)

338 339 340 341 342
343 344 345 348 349 350
351 352.

ఎం. ఎ. జాగ్రఫీ (ఫైనల్)

ప్రథమ శ్రేణి

579 590

ద్వితీయ శ్రేణి

580 581 582 584 585
586 587 589 591 592

తృతీయ శ్రేణి

593 598

జర్నలిజం డిప్లమా పరీక్ష

ద్వితీయ శ్రేణి

1 2 3, 7 14.

తృతీయ శ్రేణి

8 16

పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ డిప్లమా పరీక్ష

ప్రథమ శ్రేణి

28.

ద్వితీయ శ్రేణి

9 10 12 18 30 38
40.

తృతీయ శ్రేణి

7 14 17 19 20 21
25 26 29 31 34 35 36
37 39 42 43 44 45 46

సర్టిఫికెట్ కోర్సు

1.

ఆయుర్వేద విశారద పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, జూన్ 18

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయుర్వేద కాలేజీవారు నిర్వహించిన ఆయుర్వేద విశారద పరీక్షలో ఈ దిగువ నెంబర్లు కల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

ఫైనల్

91 ఫస్ట్, 93 సెకండ్, 96 థర్డ్
94 95 97 98 104 106
107 108 109 112 116 119
128 129 133 మరియు 135

ద్వితీయ పరీక్ష

47 ఫస్ట్. 63 సెకండ్, 65 థర్డ్
50 53 54 57 58 59
61 62 67 71 86 87 89

ప్రథమ పరీక్ష

12 ఫస్ట్, 10,6 సెకండ్,
9 థర్డ్.
1 4 5 7 13 19 20
21 27 29 33 42 43 44
మరియు 45.

మహబూబ్ నగర్ లో జిల్లాస్థాయిగోష్ఠి

మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రారంభం

హైదరాబాద్, జూన్ 18

ప్లానింగ్, అభివృద్ధి శాఖమంత్రి శ్రీ వి. బి. రాజుగారు జూన్ 19వ తేదీ ఉదయం 9 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా స్థాయి చర్చా గోష్ఠిని ప్రారంభిస్తారు. ఆనాడు పగలు 1 గంటకు ఆయన రాజధానికి తిరిగి వస్తారు.

ధర వరలు

(1వ పేజీ తరువాయి)

వెనర పప్పు	80-0-0 90-0-0
శనగ పప్పు	51-0-0 56-0-0
నిరశనగపప్పు	69-0-0 76-0-0
లంక పప్పు	51-0-0 52-0-0
ధనియాలు	58-4-0 68-0-0
యిలాకి కాయ	58-0-0 60-0-0
అవిసెలు	50-0-0 ---
మొల్లిగడ్డ	7-8-0 8-0-0
గుంటూరుమిర్చి	175-0-0 180-0-0

వెండి, బంగారాలు

తెబ్బడ భూమయ్య, నారాయణ వెండి బంగారం నగల వర్తకులు, సిద్దిఅంబర్ బజారు, హైదరాబాద్-ద ఫోన్ నెం॥ 5260

18-6-1958

తేజావు బంగారం	107-50
కిసాన్ మార్కు బిళ్లలు	107-75
వెండి తు॥ 100 కి॥	182-00
వెండి తు॥ 1 కి॥	1-87
నవరసు	71-50

లెబనాన్ పరిస్థితి

(1వ పేజీ తరువాయి)

సిరియాసరిహద్దు అరబ్ రిపబ్లిక్‌నుండి ఆయుధాలు, సైనికులూ లెబనాన్ చేరకుండా 5, 6 వేల సమితిసైన్యం సరిహద్దు పొడుగునా కాపలా కాయాలని ప్రభుత్వం భావిస్తున్నది. సమితిదళాలు సరిహద్దు కాపాలాకు నియమించబడే సమయంలో, అక్కడ ఉన్న తన సైనికులను పస్తుతం తిరుగుబాటు దారులతో పోరాడుతున్న సైనికులతో కలిపివేయవచ్చునని కూడా ప్రభుత్వం యోచిస్తున్నది. సమితి సైన్యాలను పంపే విషయానికి గురించి ఇక్కడకు రానున్న శ్రీ హేమర్ షెల్డ్‌తో ప్రభుత్వం చర్చలు జరపగలదని తెలుస్తున్నది సమితి తన దళాలు పంపించని పక్షంలో 1951 నాటి తనుసరించి లెబనాన్ పశ్చిమ అరబ్ రాజ్యాల సహాయం కోరవచ్చు.

మెడిటరేనియన్ ప్రాంతంలోని బ్రిటన్, అమెరికా దళాల కదలికలు కూడా ఈసందర్భంలో ప్రాధాన్యం వహిస్తున్నది.

లెబనాన్ ప్రభుత్వ సహాయార్థం బ్రిటిష్, అమెరికన్ సేనలు

వార్తలు నిరాధారమని హేమర్‌షెల్డ్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), జూన్ 17

లెబనాన్ ప్రభుత్వానికి ప్రమాదం సంభవించే పరిస్థితి ఏర్పడిన పక్షంలో అమెరికా, బ్రిటన్లు తమ సైన్యాలను పంపగలవన్న వార్తలు లెక్కచేయనవసరంలేని పుకార్లు మాత్రమేనని ఐక్యరాజ్య సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హేమర్ షెల్డు నేడిక్కడ అన్నారు.

లిరుట్ వెళ్ళటానికి ముందు ఆయన విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

లెబనాన్ చేరిన సమితి పరిశీలక బృందం ప్రథమ సమావేశానికి అధ్యక్షత వహించటానికిగాను తాను బీరుట్ వెడుతున్నానని, తానక్కడ వారం రోజులపాటు ఉండగలననీ ఆయన అన్నారు.

మధ్యధరా ప్రాంతానికి ఫ్రెంచి యుద్ధ నౌక

లెబనాన్‌లోని ఫ్రెంచి జాతీయుల రక్షణ నిమిత్తం

పారిస్, జూన్ 18

లెబనాన్‌లో నివసిస్తున్న ఫ్రెంచి జాతీయులకు రక్షణ కల్పించే నిమిత్తం తూర్పు మధ్యధరా ప్రాంతానికి ఫ్రెంచి ప్రభుత్వం ఒక యుద్ధ నౌకను పంపినట్టు అధికార వర్గాలవారు నేడు ఇక్కడ అన్నారు,

ఇంతకు ముందైతే లెబనాన్‌లోని ఫ్రెంచి జాతీయులను అక్కడినుంచి తరలించుకొని వెళ్ళి పోవటానికి ఫ్రెంచి యుద్ధ నౌక ఒకటి లెబనాన్ తీరంవద్ద ఉంచుతున్నట్టు వార్తలు వెల్లడించబడ్డాయి

సమితి కార్యదర్శి హేమర్ షెల్డ్ అక్కడికి వెళుతున్నారు, కనుక ప్రస్తుతం కొత్త సమస్యలేవీ ఉండవని పైవర్గాల వారు అన్నారు

సమితి కార్యదర్శికి సమాచారం చేరలేదట

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), జూన్ 17

సైన్య సహాయం చేయవలసిందిగా లెబనాన్ సమితికి విజ్ఞప్తి చేసినదన్న వార్తలను గురించి తనకేమీ తెలియదని సమితి కార్యదర్శి శ్రీ హేమర్ షెల్డు నేడిక్కడ విలేఖరులతో అన్నారు

బల్గేరియన్ గూఢచారులకు శిక్షలు

సోఫియా, జూన్ 18

అమెరికా, టర్కీల వక్షాల గూఢచారులుగా పనిచేసిన ఎదుగురు బల్గేరియన్లకు, సంవత్సరంనుంచి 15 సంవత్సరాలవరకు బల్గేరియన్ న్యాయస్థానం శిక్షలు విధించినది.

ఇందులో ఇద్దరు టర్కీకిపారిపోయి, అమెరికా, టర్కీల గూఢచారులుగా పనిచేయటానికి బల్గేరియా చేరిన వ్యక్తులు మిగతామువ్వురు బల్గేరియాలోనేఉండి గూఢచారులుగా పని చేశారు.

వినియోగ ధరల సూచీ సంఖ్యలు

హైదరాబాద్, జూన్ 17

1958 ఏప్రిల్ మాసంతో పోల్చి చూచిన ఎడల మే మాసంలో వినియోగ ధరల సూచీ సంఖ్యలు హైదరాబాద్ నగరంలో మార్పేమీ లేకుండా 180లో నిలిచి ఉన్నవి. వరంగల్‌లో 192నుంచి 191కి తగ్గాయి. నిజామాబాద్‌లో 197 నుంచి 20వ వరకు 5 పాయింట్లు

వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల ఆర్డినెన్స్

నగరంలో జరగనున్న సభలలో పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 18

భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య ఫెడరల్ కార్యవర్గ సమితి సమావేశము, వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య ఫెడరల్ కార్యవర్గ సమితి సమావేశము, వర్కింగ్ జర్నలిస్టుల పాంతీయసంఘాలఅధ్యక్షకార్యదర్శుల సమావేశము జూలై 5, 6 తేదీలలో హైదరాబాద్‌లో జరగగలవని, అప్పుడు వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల ఆర్డినెన్స్, తదనుబంధ విషయాలను పరిశీలించటం జరుగుతుందని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఈ రోజున ప్రకటించారు.

మాజీ ఖైదీ నిజాయితి

హైదరాబాద్, జూన్ 16

ఇక్కడ సెంట్రల్ జైలు నుంచి విడుదల చేయబడిన ఒక ఖైదీ నిజాయితీగా వ్యవహరించిన ఉదంత మొకటి ఇక్కడ తెలియవచ్చినది.

రాష్ట్ర మాజీఖైదీ సహాయసంఘం నిర్వహిస్తున్న పునరావాస కేంద్రంలో ఆయన ఉంటున్నాడు. పేరు శంభు రతన్, రోడ్డు పక్కన ఆయనకు5రూపాయలు దొరికినవి (సొమ్ముదొరికినట్టు ఆయన సంఘం అధికారులకు తెలియచేశారు) సొమ్ము పోగొట్టుకొన్నవ్యక్తికి దానిని అప్పగించవలసినదని కూడా ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు ఆయన నిజాయితీకిమెచ్చి సంఘం ఆయనకుఒక రూపాయి బహుమతిగా ఇచ్చినది.

పాఠశాల నిమిత్తం గృహదానం

కొమరవెల్లిలో

కొమరవెల్లి, జూన్ 16

కొమరవెల్లిలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యేక భవనం ఏదీ లేనందున ప్రజల కోరికపై శ్రీయుతులు యాకుల్ బాగన్, జలాలీ బాగన్ గార్లు పాఠశాలను తమ స్వంతగృహంలో ఏర్పాటు చేయటానికై అంగీకరించి జూన్ 6వ తేదీనపాఠశాల నిమిత్తమై తమగృహాన్ని దానం చేశారు.

జులాల్‌పూర్లులో సాయుధ దోపిడి

పోలీసులచే అరెస్టు

నిజామాబాద్, జూన్ 16

జూన్ 16 తేదీ రాత్రి జలాల్‌పూర్ గ్రామంలో శ్రీ వండరినాథ్ అనే అతని ఇంటిలో సాయుధ బందిపోటు దొంగతనం జరిగింది. 10 వేల రూపాయలు విలువ చేసే నగలు అపహరించబడినవి.

సమాచారం తెలియగానే పోలీసులు అక్కడికి వెళ్ళి దర్యాప్తు ప్రారంభించారు. బొంబాయి రాష్ట్రానికి చెందిన మోటయ్య ఖడయ్య గానయ్య రుక్మాజీ, సీతయ్య అనే వారలను అరెస్టు చేశారు. వారి వద్ద ఒక నాటు రివాల్వరు, దొంగిలించబడిన సొత్తులో కొంత భాగమూ పోలీసులకు దొరికింది. ఇంకా దర్యాప్తు సాగుతున్నది.

వాతావరణం

హైదరాబాద్, జూన్ 18

రాయలసీమలో నిన్న అనేక చోట్ల వర్షాలు పడినవి కర్నూలు పట్టణంలో వర్షపాతం ఒక సెంటిమీటర్ ఉన్నట్టు తెలుస్తున్నది. కోస్తా ప్రాంతంలో ఉష్ణోగ్రత పగటిపూట కూడా నార్మల్ కంటె ఎక్కువే ఉన్నది. కాని తెలంగాణాలో మాత్రం నార్మల్ కంటె చాలా ఎక్కువగా ఉన్నది రామగుండంలో ఉష్ణోగ్రత రాష్ట్రమంతటికి అత్యధికంగా ఉన్నది. అంటే 41 డిగ్రీల సెంటిగ్రేడ్ లేదా 108,8 ఫారెన్‌హీట్.

వచ్చే 24 గంటలకు సూచన

జూన్ 19వ తేదీ సాయంకాలం వరకు రాష్ట్రమంతటా అక్కడక్కడ ఖండవృష్టి ఉంటుంది:

జంట నగరాలపై ఆకాశం మేఘావృతమై ఉంటుంది. అప్పుడప్పుడు ఉరుములతో పాటు రెండు దినుకులు పడినా పడవచ్చు, ధూళితో కూడుకొన్న శీతమైన గాడ్పులు వీస్తాయి.

గత రెండు రోజులలో రాష్ట్రంలో కోస్తా ప్రాంతంలో మాత్రం వర్షపాతం వచ్చింది.

జంట నగరాలలో	ఉష్ణోగ్రత
అత్యధికం	96 పా.
కనిష్టం	75 పా.

Printed and Published by Srimati Secta Yudhvir at Vir Milap Press, Mukarram-Jahi Road, Hyderabad. Editor: K.S. Subrahmanyam

శ్రీ బద్దివిశాల్ పిట్టీ అప్పీలు

(1వ పేజీ తరువాయి)

ఫైనాన్షియరీ మిల్లు మేనేజింగ్ ఏజంట్లయిన పిట్టీ- మాలనీ కంపెనీతో సంబంధం వదలు కొన్నారని బాగా ఋజువైందని శ్రీ సంబియార్ వాదించారు. నామినేషను సమయమున (తేదీన) ఈ మిల్లులకున్నూ ప్రభుత్వానికీ యెట్టి కంట్రాక్టు లేదని గూడా ఋజువైందని శ్రీ సంబియార్ వాదించారు. ప్రభుత్వం వారు గంపెనికి ద్రవ్యం చెల్లించారని ఆయన చెప్పుతూ కొంతద్రవ్యం చెల్లింపు విషయమైతగాదా ఉండిందనీ, ఆ ద్రవ్యం చెల్లించాలని కంపెనీ పట్టుబట్టలేదో అన్నారు.

వాదం పూర్తికాకముందే విచారణ వాయిదా పడింది.

అప్పీలుదారు పక్షాన వాదిస్తున్న శ్రీ సంబియారుకు శ్రీ వినాయకరావు వైద్యా. శ్రీ బి. సి. జెయిసుసహాయం చేస్తున్నారు శ్రీ నరసింగరావుగారు హైదరాబాద్ మాజీ అడ్వొకేట్ జనరలు శ్రీ ఎన్. ఎస్. రాఘవన్ వాదిస్తున్నారు.

మంతుల పర్యటనలు

హైదరాబాద్, జూన్ 17

రెవెన్యూ శాఖా మాత్యులు శ్రీ కళా వెంకటరావు గారు ఈ నెల 18వ తేదీన సాయంత్రం 3 గంటలకు అమలాపురం నుండి బయలుదేరి పెద్దాపురం కాకినాడ, రాజమండ్రి పర్యటిస్తారు వారు హైదరాబాదు ఈ నెల 23 వ తేదీ ఉదయం చేరుకొంటారు.

స్థానిక పరిపాలన, కార్మిక శాఖా మాత్యులు శ్రీ డి. సంజీవయ్యగారు జూన్ 19 వ తేదీ సాయంత్రం 4 గంటలకు విజయవాడకు బైలుదేరుతారు అక్కడి నుండి పశ్చిమ గోదావరి జిల్లా తోకలపల్లి సందర్శించి తిరిగి వారు 21 వ తేదీ ఉదయం 11 గంటలకు హైదరాబాదు చేరుతారు.

వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు జూన్ 18 వ తేదీ ఉదయం 6-30 గంటలకు దేవరకొండకు బైలుదేరుతారు. అదేరోజు సాయంత్రం 6 గంటలకు తిరిగి వారు హైదరాబాదు వస్తారు.

19 వ తేదీ ఉదయం 7 గంటలకు జడ్‌చర్లకు బైలుదేరుతారు. అక్కడి నుండి మన్ననూరు, కందలకుండ రేగడి పర్యటించి అదే రోజు సాయంత్రం 3 గంటలకు హైదరాబాదు వస్తారు.

విశాఖ రేవు పరిస్థితి

(1వ పేజీ తరువాయి)

మరమ్మతుచేసి నడిపించ లేకపోయారు. ఖిలాయ్ ఫ్యాక్టరీకోసం నిన్ననే ఒక నౌకనిండా సామాగ్రి ఇక్కడికి చేరినది.

ఓడరేవు కార్మికుల సమ్మెలో ఈరోజున మార్పులేమి రాలేదు అయినప్పటికీ ముడిమెంగనీస్‌ను నౌకలలో లోడ్‌చేసేవని సరిగా సాగలేదు సాధారణంగా రోజుకు 2300 టన్నుల ముడి పదార్థాన్ని నౌకలోకి చేరవేయవలసినది. నిన్న575 టన్నులు మాత్రమే చేరవేయటం జరిగినది. సరుకులను చేరవేయటానికి సౌకర్యాలు లేనందున ముడి మేంగనీస్‌ను తీసుకొని వెళ్ళవలసిన సెబాస్టినో కాబ్‌టో అనే నౌక వాపసు తిరిగి వెళ్లి పోయినది. జూన్ 20,25 తేదీల మధ్య ముడి మేంగనీస్‌ను తీసుకొని పోవడానికి మరి కొన్ని నౌకలు వస్తాయి వీటన్నిటిలో సరుకులను చేరవేయడమెలాగని షిప్పింగ్ ఏజెంట్లు ఆందోళన పడుతున్నారు.

రేవులోసమ్మెజరుగుతున్నందున గత రెండు రోజులనుంచి బర్మాయేనియన్ "సైగాన్" అనే కార్గోక్స్ నూ నెలాంకర్ ఈ రోజు రేవులో ప్రవేశించినది,

కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీలు కలిసి నిన్నరాత్రి విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో కార్మికులు తమ సమ్మెను శాంతియుతంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

చర్చిల్‌కు "ఆర్డర్ ఆఫ్ లిబరేషన్" బిరుదు

డిగాల్ ప్రభుత్వంచే

పారిస్, జూన్ 17

మాజీ బ్రిటిష్ ప్రధాని చర్చిల్‌కు ఫ్రెంచి ప్రభుత్వం "ది ఆర్డర్ ఆఫ్ లిబరేషన్" బిరుదు ప్రసాదించినది.

ప్రపంచయుద్ధసమయంలో స్వతంత్ర ఫ్రెంచి నాయకుడైన జనరల్ డిగాల్ ఈ బిరుదును ఏర్పాటు చేశాడు ఫ్రాన్స్‌లో జర్మనీ దురాక్రమణను ప్రతిఘటించటంలో అసమాన ప్రజ్ఞనుప్రదర్శించిన ప్రముఖులకు ఈ బిరుదు లివ్వబడుతుండేవి.

నేడే చూడండి! నేడే చూడండి!!

మోడరన్ థియేటర్స్‌వారి

ఆలీబాబా 40 దొంగలు

చిత్రటాకీస్—సికింద్రాబాద్

— పూర్ణా రిలీజ్ —

(Cima)

నేటితో ఆఖరు

కాశీనాథ్ ప్రొడక్షన్స్ వారి

శ్రీ రామాంజనేయ యుద్ధం

సాగర్ హైదరాబాద్ — లక్ష్మి వరంగల్

(Trupix) — మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్ —

బొగ్గు బూడిద వేలం అమ్మకం

ఆంధ్ర ప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (జనరేషన్) హైదరాబాదు వారి ఆజ్ఞల ప్రకారం

హుస్సేన్ సాగర్ పవర్‌హౌస్ వద్ద 1958 జూన్ 21వ తేదీ శనివారంనాడు ఉదయం 10-30 గంటలకు జరుగును

హుస్సేన్ సాగర్ పవర్ హౌస్‌లోని బొగ్గు, గ్రైండు బూడిద, కన్వేయింగ్ కాంట్రాక్టు లేక స్టాల్ మెంట్ మెంటు పద్ధతిని ఒకసంవత్సరానికి, అందరికంటె ఎక్కువ పాడినవారికి అమ్మబడును. ఈ అమ్మకానికి నియమించిన మా నిబంధనలను మా కార్యాలయం నుంచి తెలుసుకొనవచ్చును.

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనర్స్ రిజాన్‌దేవిడి, ఫోన్ నెం: 6111

(QJO

రేపు బ్రహ్మాండమైన విడుదల!

మధుర మధుర సంగీతం, సుమనోహరమైన నృత్యాలతో నిండిన చిత్రం

శ్రీ శేషు మియా చక్రవర్తి సమర్పించు

కర్పూర హారతి

వైజయంతీమాల, బలరాజ్ సాహనీ, కమలా లక్ష్మణ్, జవహర్ కౌల్ షీలాకాశ్మీరీ, ఆగా

దర్శకత్వం: అమియాచక్రవర్తి, సంగీతం: శంకర్ జైకిషన్

ప్యాలెస్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

సుప్రభాతం, బుధవారాలలో 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 శుక్రవారం, ఆదివారాలలో 8 ఆటలు: 8-30, 6-30, 9-30

సోమవారంనుంచి గురువారంవరకు ప్యాలెస్‌లో మాత్రం 8 30 గంటలకు మ్యాటినీ గలదు

ఫ్రీ పాసులు ఎంతమాత్రం తెల్లవేరవు

(Trupix) — రూపమ్ పిక్చర్స్ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

నియోలైట్ ఫిల్మ్స్ వారి

చాల్ బాజ్

నిరూపరాయ్, జైరాజ్, కె. ఎన్. సింగ్, నిమి, షమ్మి, డేవిడ్, భగవాన్

అశోక్ హైదరాబాద్ — రేపటి నుంచి మనోహర్ సికింద్రాబాద్

(Trupix) — విజయ రిలీజ్ —

నేడు మధ్యాహ్నం 2-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల!

నేటి పిల్లలను భావిభారత పౌరులుగా తయారు చేసే ఉపాధ్యాయుడు సమాజంలో ఎదుర్కొనే కష్టనిష్ఠురాలను యధాతథంగా చిత్రించే అపూర్వమైన చిత్రం.....

పద్మిని పిక్చర్స్‌వారి

బడిపంతులు

తారాగణం:

బి. ఆర్. పంతులు, యం. వి. రాజమ్మ, జానకి, సూర్యకుమారి, ఉదయకుమార్, బి. సరోజ, శివాజీగణేశన్

నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. పంతులు

సంగీతం: టి. జి. లింగప్ప

అలంకార్ సికింద్రాబాద్

ప్రభాత్ హైదరాబాద్

ఆటల సమయాలు: 2—30, 6—00, 9—30

(Bahar) — చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ —